గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 అక్టోబర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

10/8/72

సంపుటి 16 సంచిక 299 * హైద్రాబాదు 14—11—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

మూడేళ్ళనాటి ప్రశ్నకు జవాబుగా 153 పేజీల ముద్రిత గ్రంథం

హైద్రాబాద్, నవం 13

మూడేళ్ళ క్రితం శాసన సభ్యుడు శ్రీ జి. భాపనయ్య వేసిన ఒక ప్రశ్నకు జవాబుగా ఈవేళ రాష్ట్ర శాసన మండలిలో దేవాదాయ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి చాలా దగ్గర దగ్గరగా ముద్రించబడిన 153 పేజీల పుస్తకాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో రాష్ట్రంలోని దేవాలయాలు, వాటి ఆదాయాలు, అర్చకులకిస్తున్న జీతాలు మున్నగు వివరాలున్నాయి.

రాజమండ్రి కాగితం మిల్లుల బదిలీకి అన్ని పక్షాల వైముఖ్యం

సహనం, విశ్వమానవ ప్రేమ బాలలకు అబ్బేట్లు చూడాలి

బాలల దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ సందేశం

న్యూఢిల్లీ, నవం 13

పిల్లలు అత్యుత్తమ సాంస్కృతిక సంపదకు వారసులు. వారి విద్యాధ్యయనంలోనూ వారికి మనం ఇచ్చే శిక్షణలోనూ భారతదేశం యుగయుగాలుగా ప్రబోధిస్తూ వచ్చిన సహనం, విశ్వమానవ ప్రేమ — ఈ రెండు సద్గుణాలు వారికి అబ్బేలా చెయ్యవలసి ఉన్నది అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఈ రాత్రి ఉద్బోధించారు.

బాలల దినోత్సవం సందర్భంగా రేడియో ద్వారా సందేశం ఇస్తూ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ మనం మన పిల్లలలో పెంపొందింపచేసే శారీరక, మానసిక, నైతిక విషయాలకు సంబంధించిన సద్గుణాలపై మన జాతి భవిష్యత్తు యొక్క వ్యవస్థా స్వరూపం ఆధారపడి ఉంటుందనీ, ఉత్తమ ఆదర్శాలను పిల్లలకు ఇష్టమైన కళలు, కథలు పాటలు, మొదలయిన వాటిద్వారా వారిలో జీర్ణమయ్యేలా చేయాలనీ కోరారు.

రాష్ట్రపతి సందేశంలో ఇలా ఉంది: "మనకు హృదయంలో జీవితంపట్ల అనురాగం, భక్తివిశ్వాసాలు ఉన్నాయి. బాలలవిద్యలో ఈ అంశానికి మనం ప్రాధాన్యం యివ్వాలి. మనం జన్మించింది సుఖంగా జీవించడానికీ, పరస్పరం ప్రేమించుకోడానికే కాని ఇతరులను ద్వేషించడానికీ, యితరులను నాశనం చెయ్యడానికీ కాదు.

అతి పురాతనమయిన భారతావని అత్యంత ఆధునిక దేశంగా రూపొందుతున్న తరుణంలో ఈబృహత్తరమయిన పరిణామాన్ని చూచే అదృష్టం మన పిల్లలకు కలిగింది. మనం ఐకమత్యంతో కలిసికట్టుగా ఉన్నప్పుడు, మన సంప్రదాయాలను గౌరవించి నప్పుడు మన దేశం ప్రపంచంలో ఒకగొప్ప దేశంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించు కొన్నదనే విషయం మన దేశచరిత్ర చదివితే తెలుస్తుంది. వీటిని విడనాడి నప్పుడే మన దేశం విదేశీ దురాక్రమణదారులకు, అంతరంగిక సంఘర్షణలకు తల ఒగ్గవలసి వచ్చింది. మన పూర్వ మహానాయకుల జీవిత చరిత్రలు శ్రద్ధగా చదవడంద్వారా మన పిల్లలు, మన పూర్వ ఔన్నత్యం ఎటువంటిదో తెలుసుకోడానికి ప్రయత్నించాలి. అటువంటి ఔన్నత్యం సాధించాలన్నది వారికి ఆదర్శం కావాలి. అటువంటి సాధనలో వారూ అంత వారవుతారు.

బాలలదినోత్సవంనాడే మన ప్రధాన మంత్రి జన్మదినోత్సవంకూడా కావడం ఎంతైనా హర్షదాయకం. ఈ మహనీయుని శక్తిసామర్థ్యాలను తాము కూడా సాధించడానికీ, ఆయనలో కనిపించే సద్గుణాలను తాము కూడా అలవరచుకోడానికీ మన పిల్లలందరూ కృషిచెయ్యాలి. మన దేశానికీ, ప్రధానానికి మార్గదర్శకత్వం వహించేందుకుగాను ఆయనకు దీర్ఘాయురారోగ్య సంపద నేకూరాలని మన ప్రగాఢమైన ఆకాంక్ష."

పాకిస్తాన్ నుండి అక్రమంగా వచ్చినవారు

బహిష్కరించడానికి అస్సాంలో రెండు ట్రిబ్యునళ్ల ఏర్పాటు

పాట్నా, నవం 13

పాకిస్తాన్ నుండి అక్రమంగా భారతదేశంలో ప్రవేశించినవారిని తిరిగి పంపించేందుకు వారికేసులనుతుట్టంగా పరిశీలించే నిమిత్తం అస్సాంలో రెండైన జిల్లా జడ్జీలతోకూడిన రెండు ట్రిబ్యునళ్లను నెలకొల్పినట్లు కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ ప్రకటించారు.

పొరపాటున భారతీయులెవరినీ దేశంనుండి వెళ్ళగొట్టకుండా అతి జాగ్రత్తగా ఈ పరిశీలనలు జరగాలని ఆయన పేర్కొన్నారు.

తూర్పు జోనల్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ నందా నేడీవిషయము పేర్కొన్నారు.

ప్రయివేటురంగాన్ని విస్తరించజేయరాదని శ్రీ తెన్నేటివిశ్వనాథం హెచ్చరిక

రాష్ట్రం నిర్వహించ లేకుంటే కేంద్రానికి స్వాధీనం చేయడం మంచిదని మరోసూచన

హైద్రాబాదు, నవంబరు 13

ఈవేళ రాష్ట్ర శాసనసభలో మూడవరోజు గవర్నర్ ప్రసంగంపై చర్చ జరిగిన సందర్భంగా అధికార పక్ష సభ్యులూ ప్రతిపక్షాలవారూకూడా రాజమండ్రిపేపర్ మిల్లుల్ని ప్రయివేటు యాజమాన్యానికి వదిలేనిర్ణయం సామ్యవాదాను గుణం కాదని విమర్శించారు. జాతీయ డెమోక్రాటిక్ వర్గం నాయకుడు శ్రీ తెన్నేటివిశ్వనాథం ప్రయివేటురంగాన్ని ఇంకావిస్తరించటం జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమన్నారు. పంచాయత్ రాజ్ వ్యవస్థలలో పక్షపాత ధోరణి ఒక కళగా అభ్యసించ బడుతున్నటు కూడా ఆయన విమర్శించారు.

ఈవేళ చర్చను శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రారంభిస్తూ కొందరు పని కట్టుకొని ప్రభుత్వరంగానికి వ్యతిరేకముగా ప్రచారంచేస్తున్నారన్నారు. రాజమండ్రి పేపర్ మిల్లుకోసం ధనము అవసరమైతే డిబెంచెర్లు సేకరించవచ్చుననీ ప్రయివేటు యాజమాన్యానికివ్వడము తప్పనిసరిఅయితే మెజార్టీవాటాలు ప్రభుత్వానికే ఉండాలనీ ఆదాయము లోపంగాఉంటే రాష్ట్ర ప్రభుత్వము మద్యనిషేధాన్ని తొలగించి ఆదాయము పెంచుకోవచ్చుననీ శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు. కాంగ్రెసు సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తికూడా రాజమండ్రి మిల్లుల్ని ప్రయివేటు రంగానికి వదలరాదన్నారు. స్వతంత్రసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభుత్వరంగానికి మద్దతునిచ్చే శ్రీ సంజీవరెడ్డిఅంతటి వ్యక్తికి ఇలా నిస్పృహ కలగడమేమిటని ఆశ్చర్యం వ్యక్తపరిచారు. శ్రీ విఠల్ రెడ్డి (కమ్యూ) ఈప్రభుత్వాలో చనను వ్యతిరేకించారు. శ్రీ టి. వీరభద్రరావు (కాం) కనీసం కేంద్రానికైనా మిల్లుల్ని స్వాధీనపరచడము మంచిదన్నారు. ఎం. ఎం. హాషిం (కాం) ప్రజలనుంచి వాటాలుపోగు చేసి ప్రభుత్వం మిల్లుల్ని నడపాలన్నారు

శాసన మండలి చర్చ

శాసన మండలిలో కూడా ఈవేళ గవర్నరు ప్రసంగంపై మూడోరోజు చర్చకొనసాగగా కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రయ్య అత్యవసర వస్తువుల వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలనీ బ్యాంకుల్ని జాతీయం చేయాలనీ కోరారు. ఈ చర్యలు తీసుకొనిదే నిర్లక్ష్యాదాయవర్గాలవారు పదేళ్లుగా పడుతున్న బాధలకు అంతం ఉండదన్నారు. నేషనల్ డెమోక్రాటకు ప్రింట్ నాయకుడు శ్రీ డి. ఎన్. సుబ్బాశాస్త్రి రాజమండ్రి మిల్లుల బదిలీని బలపరిచారు. విద్యారంగంలో కోతను పునరుద్ధరించాలని కోరారు కూడా. అజముద్దిన్ నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యారంగంలో టీచర్ల బదిలీలు యింపుల్ని గురించి శ్రీ సి. హెచ్. లక్ష్మయ్య, వైద్య ప్రజారోగ్యశాఖల్లో నియామకాలు ప్రమోషన్లను గురించి శ్రీ ఎన్. సోమయాజులు ప్రసూతిశాలల అధోగతిని గురించి డా॥ మిసెస్ లాజరస్, కుటుంబనియంత్రణ అమలు పరచిన కుటుంబాలకు గ్రామాల్లో బహుమతులివ్వాలని శ్రీ ఎ. సీతారామరెడ్డి, అదనపు పన్నులు ఉపసంహరించాలని శ్రీ ఎం. సూర్యావతి తమ ప్రసంగాల్లో వెల్లడించారు.

నెహ్రూ జన్మదినోత్సవ వ్యాస రచన పోటీ

బహుమతుల ప్రకటన

హైద్రాబాద్, నవం 13

భారత ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ 75వజన్మదినోత్సవం సందర్భముగా లుత్ఫుద్దౌలా పాఠ్య పరిశోధనా సంస్థవారు నిర్వహించిన వ్యాస రచనపోటీలో "రచయితగా నెహ్రూ" అను వ్యాసం వ్రాసిన శ్రీమతి నర్గిస్ దలాల్ కు వెయ్యిరూపాయల ప్రథమ బహుమతి ఈవేళ ప్రకటించబడింది. "నెహ్రూ తటస్థ విధానం" పై వ్యాసం వ్రాసిన శ్రీ ఎం. పార్థసారథికి రు500 ద్వితీయ బహుమానం, "నవ భారత నిర్మాణంలో నెహ్రూ పాత్ర"ను గురించి వ్యాసం వ్రాసిన శ్రీమతి లలితా రామకృష్ణకు రు300 తృతీయ బహుమానం ఇవ్వబడ్డాయి. "జాతీయవాది నెహ్రూ" అని వ్యాసం వ్రాసిన శ్రీమతి విమలా ఆనందరావుకు కూడా రు300 నాల్గో బహుమతి ఇచ్చారు.

బహుమతి నిర్ణేత్వ సంఘాధ్యక్షులు రాష్ట్రాధికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇంట 17వ తేదీ సాయంత్రం 4 గంటలకు బహుమతి ప్రదానం జరుగుతుంది.

లుత్ఫుద్దౌలా పాఠ్య పరిశోధనా సంస్థ అధ్యక్షులు శ్రీ అహ్మదుల్లా ఖాదరీ (ఎం.ఎల్.సి) ఈ వ్యాసాలను పుస్తకరూపంలో తేదలుస్తున్నారని కూడా తెలుస్తున్నది.

ఇరాక్ లో విప్లవం

బాత్ పార్టీలో విభేదాలవల్ల ప్రధాని అల్ సాదీ స్పెయిన్ కు పరారీ

లండన్, నవం 13

ఇరాక్ లో అధికారంలోఉన్న బాత్ పార్టీలో విభేదాలవల్ల సైనికవిప్లవం ఈవేళ సంభవించిందనీ ఇరాక్ రాజధానితో అన్ని వార్తాసంబంధాలూ, రాకపోకల సంబంధాలూ బందుచేయబడ్డాయనీ తెలుస్తున్నది.

బగ్దాద్ లోని అధ్యక్ష భవనం మీద ఇరాకు వైమానికశాఖ జెట్ విమానాలు దాడి జరుపుతున్నట్లు వాషింగ్టన్ నుండి వెల్వడినవార్తలవల్ల తెలుస్తున్నది. బగ్దాద్ రేడియో వార్తాప్రసారాల్లో నూతన బాత్ పార్టీ వాయకత్వాన్ని గురించి తెలుపడం జరిగిందిగాని ప్రధాని సాలే అల్ సాదీ పేరు పేర్కొనబడలేదు. ప్రధాని అల్ సాదీ ఒక ఇరాకు సైనిక విమానంలో గత రాత్రి స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ చేరినట్లు తెయిరో రేడియో ద్వారా తెలుస్తున్న

ప్రధానమంత్రి వసల్ అల్ బికర్ను బాత్ పార్టీ ప్రధానకార్యదర్శి తాలియ మిచినట్లు బగ్దాద్ రేడియో ప్రకటించేసింది. ఇరాకు - కువైత్ సరిహద్దులు మూసివేయబడ్డాయనీ బగ్దాద్ లో కర్ఫ్యూ విధించబడిందనీ కూడా తెలుస్తున్నది.

సాలాబీతర్

జాతీయ విప్లవమండలి ఉపాధ్యక్షుడు

డెమాస్కస్, నవంబరు 13

సిరియాప్రధానమంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన సాలా బీతర్ జాతీయ విప్లవమండలి అధ్యక్షుడుగా నియమింపబడ్డాడు.

శ్రీ ఎ. వి. ఎస్. రామారావుకు రు. వెయ్యి బహుమతి

బాలలగ్రంథం "విశ్వరహస్యం" రచనకు

న్యూఢిల్లీ, నవం 13

భారతీయ భాషల్లో బాలలగ్రంథాలను రచించడంలో 9వ సారిగా ఈ యేడు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన పోటీలో తెలుగులో "విశ్వరహస్యం" అను గ్రంథం వ్రాసిన శ్రీ ఎ.వి.ఎస్. రామారావుకు వెయ్యిరూపాయల బహుమతిని ప్రకటించారు. ఈ వెయ్యి రూపాయల బహుమతులు ఇతర భాషల్లో కూడా బాలల గ్రంథాలు వ్రాసిన మరి 11 మందికి ప్రసాదించబడ్డాయి.

రు 500 విలువచేసే బహుమానాలు మరో రెండు కూడా మరాఠీ గ్రంథాలకు లభించాయి. ఒకబెంగాలీ గ్రంథానికి మెరిట్ పత్రం ఇవ్వబడింది.

కేంద్ర విద్యాశాఖ ఈ రాత్రి ఈ బహుమానాలను వెల్లడించింది.

పాకిస్తాన్ గూఢచారులకు తోడ్పడుతున్న భారతీయ ఉన్నతోద్యోగి అరెస్టు

న్యూఢిల్లీ, నవం 13

కేంద్ర ప్రభుత్వంలోని శాఖల్లో ఒకదాని యందు పని చేస్తున్న ఒక అసిస్టెంట్ కు నవంబరు 8న పాకిస్తాన్ హైకమీషన్ సభ్యుడొకడు కొన్ని పత్రాలను అందజేస్తుండగా అరెస్టు చేయబడినట్లు నేడు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఢిల్లీలో పాకిస్తానీ గూఢచారి వ్యవస్థ బైటపడిన విషయమై పత్రికల్లో వచ్చిన వార్తలను గూర్చి విలేఖరులడిగిన ప్రశ్నలకు జవాబుగా ఆయన ఈ అంశం తెలిపారు.

అరెస్టయిన వ్యక్తి పేరు శ్రీ బి. కె. భట్టాచార్య అతడు విదేశాంగ వ్యవహారాలశాఖలోను, రక్షణశాఖలోను కూడా పనిచేశాడు. అతనికి డాక్యుమెంట్లు అందజేసిన పాకిస్తానీయని అరెస్టు చేయలేదుగాని అతని పత్రా అనుపానులు తీసుకొని విడిచిపెట్టారు.

మేజిస్ట్రేటు ముందు శ్రీ భట్టాచార్య వాఙ్మూలమిస్తూ పాకిస్తాన్ కమీషన్ సభ్యులు కొందరకుతాను కొన్ప్రధాన సమాచార పత్రాలు ఇస్తున్నట్లు ఒప్పుకున్నాడు.

17వ రాజ్యాంగ సవరణకు అదనపుభూమిశిస్తుకు వ్యతిరేకంగా ఉద్యమాలు

ఆచార్యరంగా వివరణ

హైద్రాబాద్, నవం 13

కేంద్ర ప్రభుత్వం దేశములో ఉన్న వ్యతిరేకతను గమనించ కుండా 17వ రాజ్యాంగ సవరణబిల్లును ఆమోదించేందుకే ప్రయత్నిస్తే దాన్ని వ్యతిరేకిస్తున్న శక్తులన్నీ కలిసి ప్రత్యక్ష చర్యకు పూనుకుంటాయని ఈవేళ విలేఖరుల గోష్ఠిలో స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ లో కూడా అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించ బడుతుందని కూడా ఆయన అన్నారు. అయితే ఈ ఉద్యమాలు ఏ రూపములో ఉండేదీ ఆచార్యరంగా వివరించలేదు- "మీరే ఊహించుకోండి" అన్నారు. విలేఖరుల గోష్ఠికి హాజరయిన రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న "బహుశా పన్నుల నిరాకరణ ఉద్యమం కావచ్చు" అని సూచన ప్రాయముగా ప్రస్తావించారు.

17వ రాజ్యాంగ సవరణ బిల్లువల్ల 65 మిలియన్ల భూస్వాములు, వ్యవసాయ కూలీలు, రైతులు దెబ్బతింటారనీ, నాల్గు కోట్ల పైగా వృత్తి కళాకారులు నష్ట పోతారని అందువల్లనే ఈ సమస్యను స్వతంత్ర పార్టీ ప్రధాన సమస్యగా పోరాడదలచిందని ఆచార్యరంగా ప్రస్తావించారు.

ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ ఎన్. జి. రంగా కమ్యూనిస్టు చైనాకు మన దేశంలో ఏజంట్లున్నారనీ కమ్యూనిస్టు చైనా ప్రమాదాన్ని ఎదుర్కోడానికి మన ప్రభుత్వము పాశ్చాత్య దేశాలతో కలవాలనీ పేర్కొన్నారు. పాకిస్తాన్ చైనా శత్రుత్వంనుండి లాభము పొందదలచిన ఉపద్రవంవంటిదేనని ఆయన ప్రస్తావించారు. చైనాకు బుద్ధి చెబితే పాకిస్తాన్ కు బుద్ధిచెప్పినట్లే అవుతుందన్నారు.

జైపూర్ ఎ.ఐ.సి.సి. తీర్మానాల్ని గురించి విమర్శిస్తూ అవి సామ్యవాద సుందరికిమరికొన్ని కొత్త అలంకారాలు మాత్రమేనని ఆ తీర్మానాల్లో పంచవర్ష ప్రణాళికల వైఫల్యం ప్రతిబింబిస్తున్నదనీ అన్నారు. కేరళ పంజాబు ముఖ్యమంత్రులపై అవినీతి ఆరోపణలను గురించి ప్రస్తావించి నిజంగావారు తప్పులుచేసిఉంటే ఆందోళన చేయవలసినది ఆయా రాష్ట్రాల ప్రజలేనన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో రాజమండ్రిపేపరు మిల్లుల్ని ప్రయివేటు రంగానికి వదిలే విషయమై ప్రస్తావించి శ్రీ రంగా ప్రభుత్వం చేతులు కాల్చుకున్నదనీ రోడ్డు రవాణావంటివి కూడా తిరిగి ప్రయివేటు రంగానికి అప్పగించడం మంచిదనీ అన్నారు.

ఇండోనీషియా మంత్రిమండలి పునర్నిర్మాణం

జకార్తా, నవంబరు 13

ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో తానే ప్రధానిగా వ్యవహరించుకుంటూ ఇండోనీషియా మంత్రిమండలిని పునర్నిర్మించాడు. మరి ముగ్గురు డిప్యూటీ ప్రధానుల్ని కూడా ఆతడేర్పాటు చేశాడు.

విదేశాంగ మంత్రి సుబాందిరియో ప్రథమ మంత్రి బిరుదంవహించి డా॥ సుకర్నో తర్వాతి స్థానంలో నిలుపబడ్డాడు. ఆతడు విదేశాంగ మంత్రిగానే వ్యవహరిస్తాడు కూడా.

ప్రథమమంత్రి బిరుదంపొంది ఉన్న డా॥ జువాండా కర్తాసాస్మిత జాకర్తా వారంలో గుండెపోటు వచ్చి ఒక రాత్రి క్లబ్ కప్పుపై నుండి క్రిందకు పడి మరణించడముతో డా॥ సుకర్నో నేడి మంత్రిమండలి పునర్నిర్మాణాన్ని ప్రకటించాడు.

చైతన్యసహితమైన మానసిక సమతాసమాజనిర్మాణం

లలితకళల ప్రయోజనాలు విద్యార్థులు గ్రహించే విధంగా పునాదులు వేయాలని శ్రీ పి. వి. నరసింహారావు ఉద్ఘాటన

హైద్రాబాదు, నవంబరు 13

చైతన్యవంతమయిన మానసిక సమతత్వము గల జాతీయ సమాజాన్ని నిర్మించాలంటే విద్యాసంస్థలలో లలితకళల ఉన్నత ప్రయోజనాలను విద్యార్థులు గ్రహించేటట్లు తగు పునాదులుకలిగించాలని శ్రీ పి. వి. నరసింహారావు ఉద్ఘాటించారు.

నూతనముగా రిజిస్టరైన డామా ఎజ్యుకేషన్ సొసైటికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్ర న్యాయ సమాచార శాఖా మంత్రి పైవిధంగా అన్నారు.

ఎక్సయిజ్, మద్యపాననిషేధశాఖల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు సభకు అధ్యక్షత వహించారు. జంటనగరాలలో వివిధ లలిత కళాసంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయము, విద్యాశాఖ అధ్యాపకులు విద్యార్థులు యీ ప్రారంభోత్సవ సభకు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

డామా ఎజ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ సి. ఎస్. సుబ్బారావు సభికులకు స్వాగతం తెల్పుచూ ప్రొఫెసర్ చంద్రశేఖరం కృషితో డామా ఎజ్యుకేషన్ కమిటిగా ప్రారంభింపబడ్డయీ సంస్థ నేడు సర్వ కళాశాలలు, పాఠశాలలకు వినియోగపడగల కార్యక్రమముతో నిబంధనావళితో రూపొందినదని ప్రకటించారు.

విద్యారంగంలో ప్రముఖులుగ గల 30 మంది సభ్యులు గల గవర్నింగ్ కౌన్సిల్ నిర్వహించుచున్నయీసంస్థకు విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఉస్మానియా విశ్వవిద్యాలయపు వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. యస్. రెడ్డి ప్రధాన పోషకులు, శ్రీ ఎం. ఆర్. అప్పారావు, అధ్యక్షులు విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త, డైరెక్టర్ శ్రీ యల్. బుల్లయ్య, శ్రీ జయంతి శ్రీ రామమూర్తి ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు శ్రీ యస్. నారాయణదాస్, శ్రీ పి. శ్రీ రామశాస్త్రి, మిస్ ఎ. ఎన్. కాంగా వ్యవహరించుచున్నారని పేర్కొన్నారు.

ఉన్నత విలువలు గల సంఘ నిర్మాణానికి విద్యాపథకాలలో లలితకళలకు అత్యంత ప్రాముఖ్యమివ్వాలని శ్రీ పి. వి. నరసింహారావు వక్కాణిస్తూ వ్యక్తుల సమగ్ర సమత్వ దృక్పథములకు దోహదమిచ్చేటట్లు జాతీయ స్థాయికి తీసుకొని రావలసిన బాధ్యత ప్రభుత్వముపై ప్రజలపై ఉన్నదని భావించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సొసైటికి తగు సహకారము ప్రోత్సాహములు లభించగలవని హర్షధ్వనుల మధ్య హామీ యిచ్చారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు సామాజిక పునరుద్ధరణలో జీవిత సమస్యలను సజీవంగా చిత్రించేదినాటకమే అత్యంత విలువలు గలదనియు, మనదేశములో ఆంధ్ర థియేటరుకు నూరేండ్ల నాటక ఉద్యమ చరిత్ర ఉండుటచే, అంతర్జాతీయ స్థాయిని మనదేశము అందుకొనుటకు తగు కృషి జరగాలని ఉద్ఘాటించారు.

ఏకాంకనాటకములు, టెపెన్ ఎయిర్ థియేటర్లు యొక్కవ ప్రాముఖ్యము వహించాలని, "ప్రొఫెషనల్" స్టేజికైనా సర్వ కృషి జరగాలనియూ, డామా సొసైటీ ఆమెచ్యూర్ స్టేజిపట్ల శ్రద్ధ వహించాలని సలహా యిచ్చారు.

శాకుంతల శాకుంతలం వనమహోత్సవ ప్రాముఖ్యాన్ని చిత్రించే నాటకంగాగూడ పరిగణింప వచ్చునని ఉపన్యాస సందర్భములో పేర్కొన్నారు. డామా సొసైటీ కృషిని ప్రశంసిస్తూ పాఠశాలలు, కళాశాలలు యీసొసైటీ వలన తగు ప్రయోజనం పొందగలవని ఆశించారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రామారావు వందన సమర్పణం గావించారు. ప్రారంభోత్సవ సందర్భంలో ప్రత్యేక ఫొన్సీ డెస్ పోటీ జరిగినది. సుమారు 50 స్థానిక పాఠశాలలు కళాశాలలు యిందుపాల్గొన్నవి. పోటీలు ఉత్తమస్థాయినున్నవి. శ్రీ శేషాచారి, శ్రీ యస్. నారాయణదాస్, శ్రీమతి ఛాగే జడ్జీలుగ వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమంతో ప్రారంభోత్సవ కార్యక్రమము ముగిసింది.

మంత్రివర్గాల్లో సభ్యులసంఖ్య పరిమితి సూచనకాని ఆదేశం కాదట

బొంబాయి, నవం 13

ముఖ్యమంత్రులు తమ మంత్రివర్గ సభ్యులసంఖ్య 20 లేదా 21కి మించకుండా చూడాలని కేంద్రపార్లమెంటరీ బోర్డు సూచన చేసిందేగాని అది ఆదేశము జారీ చేయడంకాదని కేంద్ర మాజీ హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేడిక్కడ ముఖ్యమంత్రి నివాస గృహంలో విలేఖరులను కలిసినప్పుడు కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ వెల్లడించారు.

మంత్రి వర్గ సభ్యుల సంఖ్య తగ్గించాలా లేదా అనే విషయం ఆయారాష్ట్ర ప్రభుత్వాలాలోచించుకోవలసిందేనని కూడా శ్రీ లాల్ బహద్దరు అన్నారు.

అయితే ముఖ్యమంత్రి తన మంత్రివర్గాన్ని తగ్గించడానికి నిరాకరించవచ్చునా అని ప్రశ్నించగా శ్రీ లాల్ బహద్దరు నవ్వి, దాదాపు అన్ని రాష్ట్రాలూ ఇప్పుడు 20 మంది మంత్రుల సంఖ్యను సిద్ధాంతంగా ఆమోదించాయన్నారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కూడా హైకమాండు సూచనను పరిశీలించడానికిఅంగీకరించినట్లాయనచెప్పారు.

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి బొంబాయిలో నేడు పురప్రముఖులను కలిసి చర్చించారు.

మహారాష్ట్ర మంత్రివర్గంలో సంఖ్య 31 ఉండగా ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ మంత్రుల్ని తగ్గించడానికి అంగీకరించారా అన్నప్రశ్నకు శ్రీ శాస్త్రి తాను కొన్ని నిర్ణయాలకు వచ్చానని అ నిర్ణయాల్ని తానికక్కడ బైటపెట్టననీ అన్నారు.

ఈవేళ శ్రీ శాస్త్రి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలోకూడా ప్రసంగించారు.

ఈ రాత్రి శ్రీ శాస్త్రి, కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ చందాతో కలిసి ఢిల్లీ వెళ్ళారు.

డిల్లీలో జాతిప్రబోధ నాటకోత్సవాలు

సోమవారంనాడు నెహ్రూచే ప్రారంభం

న్యూఢిల్లీ, నవం 13

భారతప్రధాని శ్రీ నెహ్రూ ఈనెల 18న ఢిల్లీలో జాతిప్రబోధ నాటకోత్సవాలను ప్రారంభిస్తారు. ఈనాటి అత్యవసర పరిస్థితికి అనుగుణమయిన దురాక్రమణ నిరోధ ప్రబోధం ఉన్న నాటకాలు ప్రదర్శిస్తారు.

హిందీ, బెంగాలీ, పంజాబీ, మరాఠీ, అస్సామీ భాషల్లోని 13 నాటకాలు ఈ ఉత్సవాల్లో ప్రదర్శిస్తారు. మొత్తం 9 రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. వీటిలో 5 రాష్ట్రాలు తాము నిర్వహిస్తున్న నాటక సమాజాలనే పోటీలకు పంపాయి. కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక విభాగపు బృందము వారు మొదటినాటకం ప్రదర్శిస్తారు ఈ వివరాలను నేడు ఈ విభాగపు డైరెక్టరు కర్నల్ పాచ్. వి సేన్ గుప్త పత్రికలవారికి తెలియజేశారు.

సుపోష కాహారం కార్యక్రమాల క్రింద ఉత్తమ బ్లాకులు

హైద్రాబాదు, నవం 13

విస్తృత సుపోషకాహార కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమమైనవిగా ఎన్నుకోబడి యోగ్యతా పత్రాలు బహుకరింపబడనున్న బ్లాకులు ఇవి:

వ్యవసాయం: ఈ మని [గుంటూరు జిల్లా] పటన్ చేరు (మెదకు), కొండగట్టపల్లి (అనంతపూరు); మత్స్య పరిశ్రమ రంగం: కొత్తపేట (తూర్పుగోదావరి) మహబూబాబాద్ (వరంగల్ ; పోయమామిళ్ళ (కడప ; వళుసంవార్థన ఈమని (గుంటూరు), పటన్చెరు (మెదకు), కలికిరి (చిత్తూరు).

రసాయన ఎరువుల ఉత్పత్తి పరిశ్రమ

బొంబాయిలో ఆసియా దూరప్రాచ్య దేశాల సమావేశం

న్యూఢిల్లీ, నవం 13

ఆసియా, దూరప్రాచ్య దేశాలలో రసాయనిక ఎరువుల ఉత్పత్తి పరిశ్రమాభివృద్ధిపై బొంబాయిలో ఈ వేల 18వ తేదీనుండి డిసెంబర్ 2వ తేదీవరకు జరుగనున్న ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక మండలి రాలసమావేశానికి 20 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరు అవుతారు.

ఈ సమావేశం కార్యక్రమాలలో నిపుణులు, పరిశీలకులుకాక, మొత్తం వందమందికిపైగా ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సమావేశానికి హాజరయ్యే భారత ప్రతినిధివర్గానికి సాంకేతిక అభివృద్ధిశాఖ డెప్యూటీడైరెక్టర్ జనరల్ డా॥ జి.పి. కానే నాయకత్వం వహిస్తారు.

భారత ప్రభుత్వ ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి.సుబ్రమణ్యం ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

'అభినవ పోతన' వానమామలై సన్మాన సభ

హైదరాబాద్, నవం 13

కరీంనగరంజిల్లా కోరుట్ల పట్టణంలో తేది 17-11-68 ఆదివారము రోజున "అభినవ పోతన" శ్రీ వానమామలై వరదాచార్యుల సన్మానసభ జరుపనిశ్చయింపబడినది. ఇట్టిసభకు శ్రీ డా॥ బి. రామరాజు అధ్యక్షత వహిస్తారు మరియు శ్రీ డా॥ సి. నారాయణరెడ్డి సభను ప్రారంభిస్తారు.

వార్దావద్ద భారీ నిర్మాణ కర్మాగారానికి అనుమతి

నాగపూర్, నవం 13

మహారాష్ట్రంలోని వార్దావద్ద భారీ నిర్మాణ కర్మాగారాన్ని నిర్మించే పనిని కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినదని కేంద్ర భారీఉక్కుపరిశ్రమల డిప్యూటీ మంత్రి శ్రీ ప్రకాశ్‌చంద్ శెట్టి తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు కావలసిన విదేశీ మారక ద్రవ్యం సమకూర్చబడినది. ఈ ప్రాజెక్టు ప్రాథమికపని త్వరలో ప్రారంభం కానున్నది.

మధ్యరకం రేవుల అభివృద్ధికి కృషి

కండ్లా, నవం 13

సనుప్రాతిపదికపై భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికిగాను మధ్యరకము, మైనర్ రేవుల ఇతోధికాభివృద్ధిపట్ల శ్రద్ధ వహించాలని నేషనల్ హార్బర్ బోర్డు సిఫారసు చేసినది.

15 వ వారం
శాశ్వతమైన సాటలు
కడుపుబ్బ నవ్వించు హాస్యం
రావల్ ఫిల్మ్స్:
దిల్ హీతో హై
* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సబితా ఛటర్జీ.
జమ్‌ఖుద్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
గుల్జార్ లిబర్టీ
రంగాబాద్. నాందేడ్
-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడు
ఉ॥ 11-15 గం.
ప్రత్యేక ఆట:
భలే బావ
(తెలుగు)
తా: జగ్గయ్య, రేలంగి, గిరిజ, జానకి, రుమ్మడి.
కమల్ - హైదరాబాద్

24 వ వారం!
శాలిమార్ ప్రొడక్షన్స్ వారి
దీపావళి పాటు
ప్రభాత్ సెలెక్టు
హైదరాబాద్ బోలారం
ఆటలు: 2-45, 6-00, 9-30.

శోభకృత్ నామ సం॥ కార్తిక బ॥ త్రయోదశి ఉ 7-20 చిత్త ఉ 1-28 రా వ 7-45 మొ: 9-33 వరకు
నెహ్రూ జన్మదినము
(శాలివాహన శకము: 28-8-1885)
14-11-1968 గురువారము

> "లోకోచ్ఛేదముఁ గర్మ వ్యాకులతయుఁ గాక యుండ వలయుటకై సుళ్లోకా చతురాశ్రమములుఁ గైకొని నడపిరి దృఢంబుగాఁ బూర్వ మునుల్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
14 నవంబరు 1968
గురువారము

శ్రీ జవహర్లాల్ జన్మదినము

—(o)—

భారత మహానాయకుడు, ప్రపంచ శాంతి సంస్థాపకుడు శ్రీ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు నవంబరు పదునాలుగవ దినము; యిది భారత ప్రజలకు అత్యంత పవిత్రమయిన దినము. నేటితో శ్రీ జవహర్ లాల్‌కు డెబ్బదినాలుగు సంవత్సరాలు నిండుచున్నవి; యింకను డెబ్బదినాలుగు సంవత్సరాలు పరిపూర్ణమైన ఆరోగ్యముతో, ఉత్సాహముతో శ్రీ జవహర్లాల్ నెహ్రూ మనకు నాయకత్వము వహించవలెనని కోటాను కోటి భారతీయుల ప్రగాఢమయిన కోరిక. డెబ్బదినాలుగు సంవత్సరాలు నిండినప్పటికిని శ్రీ జవహర్ లాల్ ఆలోచనలోను, ఆచరణలోను అత్యంత ఆధునికుని వలె వినూతనమైన శక్తి, ఉత్సాహము పొంగులు వారే యువకునివలెకనబడుచున్నారు. నేటికిని యువలోకానికి శ్రీ జవహర్లాల్ ఉత్తేజాన్ని కలిగించుచున్నారు; ఆయన పేరు యువజనులకు ప్రేరణగా పనిచేయుచున్నది. రెండు మూడు రోజుల క్రిందట ఢిల్లీలో అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలను శ్రీ జవహర్లాల్ ప్రారంభించినారు; యువజనోత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన వేలాది యువజనుల మధ్య శ్రీ నెహ్రూ యువకులకంటె యెక్కువ ఉత్సాహముగల యువకునిగా విహరించినారట. పసిపాపలన్నా, చిన్నారి బాలబాలికలన్నా ప్రధాని శ్రీ జవహర్లాల్‌కు యెంతో ప్రేమ. పసిపాపలు, బాలబాలికలు భావి సంపదయని శ్రీ నెహ్రూ భావము.

శ్రీ జవహర్లాల్ మనస్సు గూడ పసిపాపలవలెనే అతి సున్నితమైనది; అతి నిర్మలమైనది. కొన్ని సంవత్సరాల నుండి శ్రీ జవహర్లాల్ జన్మదినము "చాచా నెహ్రూపుట్టిన పండుగ" గా మన దేశములోని బాలబాలికలకు సుపరిచితమైనది. శ్రీ జవహర్లాల్ జన్మదినాన్ని శిశుసంక్షేమదినముగా, బాలబాలికల దినముగా జరుపుకొంటున్నాము. ఇది చాలసమంజసముగా, సముచితముగా నున్నది. ఈరోజు నవంబరు పదునాలుగు; శ్రీ జవహర్లాల్ జన్మదినము; యీరోజు దేశమంతచా బాలబాలికలు ఆటలతో, పాటలతో సంరంభము చేయగలరు.

అయితే మన దేశములోని బాలబాలికలందరు యీరోజు ఆనందముతో గడపడానికి అనువైన పరిస్థితులు లేవన్న విషయాన్ని మనము అంగీకరించక తప్పదు. అత్యధికసంఖ్యాకులయిన బాలబాలికలకు మన దేశములో పుట్టిననప్పటినుండి సమస్యలే! నిజానికి శిశువును కనడానికి తగిన వైద్య సౌకర్యాలున్న తల్లులు యెంతమంది? అనారోగ్యముతో పుట్టి పసిపాపలు అనారోగ్యముతో పెరుగుతున్నారు. గుడిసెలలో జీవితము; గాలి, నీరు శుభ్రముగా లేని మురికి కొంపలు; తినడానికి ఒక్కపూట గూడ బలవర్ధకమైన ఆహారము లభించదు; కట్టుకొనడానికి తగిన బట్టలు దొరుకవు; ఈ దుర్భర పరిస్థితులతో పాటు యెందరో యెదుగవలసిన బాలబాలికలు తల్లిదండ్రుల నికృష్ట జీవన పరిస్థితులను చూచి మానసిక క్లేశముతో మరింత చిక్కి చితికిపోతున్నారు.

పాశ్చాత్య దేశాలలో బాలబాలికలకున్న సౌకర్యాలు మన దేశములో మన బాలబాలికలకు లేవు. మనదేశములో బాలబాలికలకు విశ్రాంతిమందిరాలు లేవు; విహారస్థలాలు లేవు; విజ్ఞాన కేంద్రాలు లేవు; ఆరోగ్య కేంద్రాలు అసలే లేవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మనవిద్యాశాఖలు, మన సాంఘికసంక్షేమ సంస్థలు యీ విషయాలను గురించి యింకను యెప్పుడు ఆలోచించగలవో అర్థము కాదు. గడచిన కొన్ని సంవత్సరాల నుండి ప్రణాళికా కార్యక్రమాల వలన దేశములోని అన్నిరంగాలయందును పరిస్థితి మెరుగు అగుచున్నది; బాలబాలికలకు విద్యా సౌకర్యాలు గూడ పెంపొందుచున్నవి. అయితే కేవలము పాఠశాలల్లోవలన బాలబాలికలకు శారీరక, మానసిక వికాసము కలుగనేరదు. ఢిల్లీలో యువజనోత్సవాలను ప్రారంభించుచు శ్రీ నెహ్రూ బాలబాలికలకు, యువతీ యువకులకు సంపూర్ణమయిన మానసిక, శారీరక వికాసము కలుగవలెనని కాంక్షించినారు. శ్రీ నెహ్రూ కాంక్ష సఫలము కావలెనన్నచో అందుకు తగిన చర్యలను తీసుకొనవలసి యుండును. ఈరోజు దేశము నలుమూలలా "చాచా నెహ్రూ జిందాబాద్" నినాదాలు ప్రతిధ్వనించగలవు; భగవంతుని దయవలన బాలలవాక్కు ఫలించగలదని మా దృఢమయిన ఆశాభావము.

శిశుసంక్షేమాభివృద్ధికై దేశవ్యాప్తంగా కృషి

బాలల దినోత్సవం సందర్భంగా డా॥ సుశీలా నయార్ సందేశం

న్యూఢిల్లీ, నవం 13

దేశంలో బాలలకు సంపూర్ణమయిన భాగ్యభోగ్యసంపన్నమైనజీవనసౌఖ్యం సమకూర్చేందుకుగాను దేశవ్యాప్తమైన కృషి జరగాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డా॥ సుశీలా నయార్ బాలల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశములో కోరారు. బాలలకు సంబంధించిన జాతీయ విధానంద్వారా వారి బాల్యం ఆరోగ్య సౌఖ్య సంపదలతో గడవడానికి, వారు పెరిగి పెద్దవారయి బాధ్యతాయుతులైన పౌరులుగా అవసరమైన బరువుబాధ్యతలను దృఢమైన ఆత్మవిశ్వాసంతో, శక్తిసామర్థ్యాలతో నిర్వహించడానికి సుశిక్షితులయిన ఉత్తమ పౌరులుగా తయారు కావడానికి కృషి జరగాలని ఉద్ఘాటించారు.

విద్యావ్యాప్తి, ఆరోగ్యాభివృద్ధి జరగవలసిన అవసరాన్నిగురించి పొక్కచెబుతూ కేంద్ర ఆరోగ్య మంత్రి పిల్లలకు జబ్బులు రాకుండా నివారించేందుకు, పిల్లలకు బాగా పనితనములోనే టీకాలు వేసి రక్షణ కల్పించేందుకు, వారికిమించి అలవాట్లు అభ్యేలాచెయ్యడానికి గాను దేశంలో వివిధ ఆరోగ్య కార్యక్రమాలను శీఘ్రంగా అమలు పరచాలని అన్నారు.

దేశంలో ప్రతివ్యక్తి జీవన ప్రమాణాన్ని పెంపొందింపచేసి తత్ఫలితంగా బాలల సంక్షేమం పెంపొందింపచెయ్యడానికే భారత ప్రభుత్వ కుటుంబ నియంత్రణ, సంక్షేమ కార్యక్రమాలు ఉద్దేశింపబడినాయని కూడా శ్రీమతి నయార్ తమ సందేశములో వివరించారు. కేంద్ర మంత్రి తమ సందేశములో దేశములో ఏ ఒక్కరూకూడా తాము అన్ని సౌకర్యాలూ కల్పించి సరిగా పెంచి పెద్దచెయ్యగలదానికంటె యెక్కువ మందినికనడం ధర్మంకాదని కూడా అన్నారు.

పోర్చుగల్ క్షిపణి స్థావరాలు

న్యూయార్క్, నవం 13

తన ఆఫ్రికన్ భూభాగంలో పోర్చుగల్ క్షిపణి స్థావరాలు నెలకొల్పుతున్నదని కాంగో లియోపాల్డువిల్స్ ఆరోపించినది.

చైనాలో న్యాయ వ్యవస్థ:

ప్రభుత్వాజ్ఞను ధిక్కరిస్తే మరణశిక్ష

న్యాయశాసనాల లక్ష్యం న్యాయ పరిరక్షణ. న్యాయ సాధన నిమిత్తమే న్యాయస్థానాలు, న్యాయవాద వృత్తి ఏర్పడతాయి. న్యాయ విచారణ విధానం-న్యాయ వ్యవస్థ వ్యక్తుల హక్కులను మట్టుపెడితే అక్కడ మానవ జీవితం పరమదుర్భరమే అవుతుంది. అటువంటి న్యాయవ్యవస్థ ఉద్దేశించిన లక్ష్యసాధనకు ఉపయుక్తం కాకపోగా మానవ నాగరికతకే ఒకమచ్చగా తయారవుతుంది.

కమ్యూనిస్టు చైనాలో శాసనాలు న్యాయవిరుద్ధంగా ఉన్నాయి. న్యాయస్థానాలు, న్యాయవాదులు ప్రభుత్వానికి అణగిమణిగి ఉంటాయి. చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వము యేర్పాటు కాగానే ఒక్క కలంపోటుతో అంతకు ముందున్న శాసనాలన్నింటినీ రద్దు చేశారు.

ఇంతవరకు అక్కడ ఒక నిర్దిష్టమైన న్యాయశాసనాలంటూ ఏమీ ఏర్పడలేదు. ఇప్పుడుఉన్న శాసనాలంటూ ఏమీలేవు. ఇప్పుడుఉన్న శాసనాలలో చాలవరకు పరిపాలనాసంబంధమయిన ఆదేశాలవంటివి. చైనాలో న్యాయశాస్త్ర విషయాలు ప్రచురించే ఒకే ఒక పత్రిక ఉన్నది. అది బయటకు విదేశాలకు పంపడానికి వీల్లేదని చైనా ప్రభుత్వం నిషేధించింది.

చైనాలో కమ్యూన్‌లు ఏర్పడిన అనంతరం నేరాలసంఖ్య పెరిగింది. ఇటువంటి నేరాలను సామూహిక విచారణ పద్ధతిన నేరస్తులందరినికలిపి విచారించాలని చైనా న్యాయస్థానం నిర్ణయించింది. చైనాలో పర్యటించి పరిశీలన జరిపిన అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘం చైనా న్యాయస్థానాలు ప్రభుత్వ ఆజ్ఞలనుధిక్కరించినందుకు, కార్మికులలో అశాంతి, అలజడి కలిగినందుకు, కమ్యూన్‌ల నుంచి పారిపోవడానికి ప్రయత్నించినందుకు, మరణ శిక్షలతోసహా పలురకాల కఠిన శిక్షలు విధించాయని పేర్కొన్నది. చైనాలో ప్రజలను మానసికంగానూ, శారీరకంగా పూర్తిగా బానిసలుగా తయారుచేశారు. మానవీయతకు తావు లేకుండా చేశారు. చైనా ప్రజలకు మానవహక్కులనేవి లేకుండా చేశారు.

మరణశిక్ష విధింపదగు తీవ్రనేరాల నిర్వచనాలు కూడా అత్యంత సందిగ్ధంగా ఉన్నప్పుడు, ప్రభుత్వ శాసనాలను రాజకీయ ప్రతిపక్షీయులను అణచివెయ్యడానికి వినియోగిస్తున్నప్పుడు వ్యక్తి స్వాతంత్ర్యానికి స్వస్తి చెప్పడం జరుగుతుంది. ఆ పరిస్థితులలో వ్యక్తి స్వాతంత్ర్యం నామరూపాలు లేకుండా పోతుంది. 1944వ సంవత్సరారంభము నుంచి 1949వరకు దాదాపు800,0 0 మందిని ఇలా మట్టుపెట్టడం జరిగిందని మావోత్సేటుంగ్ కూడా ఒప్పుకొన్నాడు.

అయితే ఇంకా చాలా యెక్కువ మందికే ఇలా శిక్షించడము జరిగిందని అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తల సంఘం వెల్లడి చేసింది. క్రిమినల్ నేరాల క్రిందకు రాకపోయినా సామ్యవాదాన్ని వ్యతిరేకించే "అభివృద్ధి నిరోధకులనీ" విప్లవ వ్యతిరేకులనీ పేరుపెట్టి ప్రజలను నిర్బంధ శిబిరాలకు పంపడానికీ, కార్మిక శిక్షణ అని పేరుపెట్టి ఆ శిబిరాలలో తమ ఇష్టం వచ్చినంతకాలం వారిచేత వెట్టిచాకిరీ చేయించడానికీ పరిపాలనాధికార వర్గాలకు అధికారం ఇవ్వబడింది.

ఇటువంటి పరిస్థితిలో పౌరజనుల హక్కులు ఎలా ఉంటాయో ఊహించడానికే వీలులేదు. ప్రజలకూ ప్రభుత్వానికీ మధ్య ఏదైనా వివాదం వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో కలలోకూడా ఊహించరాని విషయం.

న్యాయ నిరాకరణ

అన్యాయం జరగకుండా చూడడానికి సర్వస్వతంత్రమైన న్యాయ వ్యవస్థ ఏర్పాటు కావడం ఒక్కటే మార్గం. కాని చైనాలో న్యాయ స్థానాలు "పీపుల్సు కాంగ్రెసు" అధికారంక్రింద పనిచేస్తాయి. అందుకే సుప్రీమ్ పీపుల్సు కోర్టు అధ్యక్షుడు ఒకసారి ఇలాఅన్నారు, "మన న్యాయసాధన కృషి అంతా రాజకీయ లక్ష్యాలను సాధించటానికి ఉపయుక్తం కావాలి. మనకృషి ప్రభావం నేటి రాజకీయ కార్యక్రమాలపైనా, ప్రక్షోభ్యమాలపైనా ప్రసరించాలి".

చైనాలో నిందితుడు తానునిర్దోషినని నిరూపించుకోటానికిఉండే హక్కు కేవలం నామమాత్రమైంది. న్యాయస్థానాలు నిర్వహించే సామూహిక న్యాయ విచారణ సమయంలో కొన్ని వేలమంది ప్రజలు నిందితునిపై నేరాలు మోపడానికి ముందుకు వస్తారు. నిందితుడు తన నేరం ఒప్పుకోవడ ఒప్పుకొనే పట్లుచెయ్యడంఇక్కడమామూలుపద్ధతి. దాంతోనే నిందితుడు నేరంచేసినట్లు భావించబడుతుంది. నిందితుడు తన నిర్దోషిత్వం నిరూపించుకోడానికి వీలు లేదు. అటువంటిప్రయత్నమే నిషిద్ధం. అల్లాప్రయత్నిస్తే ప్రభుత్వాన్ని ధిక్కరించినట్లే అవుతుంది. అది చైనా న్యాయశాస్త్రం ఏ పరిస్థితులలోనూ సహించదు.

న్యాయవాద వృత్తిపై నిషేధం

చైనాలో న్యాయవాదులకు స్వాతంత్ర్యంలేదు. వారికి స్వాతంత్ర్యం ఉంటే నిందితుడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడానికి వారి సహాయం పొందటానికి అవకాశం ఉంటుంది. కుమిన్‌టాంగ్ ప్రభుత్వం స్థాపించిన న్యాయ స్థానాలను, చేసినశాసనాలను రద్దుచేయడంతో న్యాయవాద వృత్తి కూడా రద్దుఅయింది. చైనాలో ప్రభుత్వం మారడంతోనే న్యాయవాదుల కార్యాలయాలు మూసివెయ్యబడ్డాయనీ, ప్రచురణలు న్యాయవాద వృత్తి నిషేధింపబడిందనీ తెలియవస్తున్నది.

చైనాలో ప్రస్తుతం ఉన్న న్యాయవాదులు ప్రచురణలు అయర్లు కారు. వారంతా కేవలం ప్రభుత్వఉద్యోగులు. నిందితుని పక్షాన వాదించే న్యాయవాది కూడా నిందితుని ఇష్టానిష్టాలకు అనుకూలంగా వాదం చెయ్యవలసిన అవసరం అంటూ ఏమీలేదు.

ఆయన విధి అల్లా ప్రభుత్వానికి అనుకూలముగా ఉండడమే. ఆ న్యాయవాది నిందితునినేరం ఒప్పుకోమని నయానా భయానా నచ్చచెప్పుకోవచ్చు. ఆ ప్రయత్నం విఫలమైతే నిందితునిరహస్యాలన్నీ ఆయన బయటపెట్టవచ్చు. ఈ రకం న్యాయవిచారణ పద్ధతిపై వాఖ్యానిస్తూ ప్రొఫెసర్ షావో - చువాన్ - లెంగ్ "చైనా దేశపు న్యాయవాది ప్రయివేటు హక్కులను గురించి వాదించే లాయరు కాదు. ఆయనకేవలం ప్రభుత్వం నియమించిన బంటు" అన్నారు.

—జి.ఎస్.పథిక్ [ఎం.పి]

విద్యార్థి జీవితంలోనే సైనిక నియమాలు అలవర్చుకోవాలి

ప్రాంతీయ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ జగన్నాథం హితవు

హైదరాబాదు, నవం 13

జమిస్తాన్‌పుర ప్రభుత్వోన్నత పాఠశాలలో 11 వ తేదీన జూనియర్ రెడ్‌క్రాస్ ప్రథమ చికిత్సా యోగ్యతా పత్రముల బహూకృతి ప్రదానము చేస్తూ విద్యాశాఖ ప్రాంతీయడిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. జగన్నాథం విద్యాదశలో అధ్యయనంలో అంతర్భాగముగ ప్రథమ చికిత్సవంటి విషయాలలో విజ్ఞానము సముపార్జించి సంఘసేవా కార్యక్రమాల్లో శ్రద్ధాళువులు ప్రదర్శించాలని ఉద్ఘాటించారు:

కేవలము యోగ్యతా పత్రముల పొందుటతోనే సంతృప్తి చెందక ఆచరణాత్మక దృక్పథం అలవరచుకోవాలని హితవొసంగారు. విద్యార్థులలో క్రమశిక్షణావశ్యకతను గురించి శ్రీ జగన్నాథం ప్రస్తావిస్తూ విద్యార్థి జీవితములో దైనిక నియమముల అలవర్చుకొనని విద్యార్థులు భవిష్యత్తునందు జయప్రదమైన జీవితాన్ని గడపలేరని, ఉన్నతాశయముల సాధనకు దూరమైపోగలరని హెచ్చరించారు. రెడ్‌క్రాస్ ఉద్యమానికి శ్రీ నారాయణస్వామి కృషిని అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన పాఠశాల తల్లిదండ్రుల సంఘాధ్యక్షులు శ్రీ మహమ్మద్ షర్ఫుల్ హాఖ్ పాఠశాల సమావేశాళికా కార్యక్రమముల పట్ల తగు తోడ్పాటునందచేయగలమని హామీ యిస్తూ, విద్యాలయములో క్రమశిక్షణ. ఉపాధ్యాయుల ఉత్సాహాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

పాఠశాల తరలింపు పట్ల ఆందోళన

జమిస్తాన్‌పుర ప్రభుత్వోన్నత పాఠశాలను వేరొకచోటికి మార్చే విద్యాశాఖ ప్రయత్నాన్ని నిరసిస్తూ శ్రీ హాఖ్ తన్నీర సంగంలో అట్టి యత్నాన్ని విరమించి పాఠశాల భవనాన్ని ఖరీదు చేయాలని తల్లిదండ్రుల సంఘం తరపున విజ్ఞాపన చేశారు.

దశాబ్దానికిపైగా ముషీరాబాదు కేంద్రస్థానంలో ఉండి సుమారువేయి మంది వెనుకబడిన తరగతులు, నిమ్నజాతుల విద్యార్థులకు చుట్టుపట్లనున్న పారిశ్రామిక సంస్థలలో పనిచేయుచున్న కార్మికుల పిల్లలకు విద్యాసౌకర్యం కలుగచేసూ, సుమారు 20 పాంశాల విద్యార్థుల కుపయోగపడుచున్న రాజధానిలోని ఏకైక పాఠశాలను వేరొకచోటికి తరలిస్తే తీవ్రఅసంతృప్తి ప్రబలగలదని శ్రీ షర్ఫుల్ హాఖ్ నివేదించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.వి. రామకృష్ణారావు స్వాగతం పలుకుచూ నగరంలో జమిస్తాన్‌పుర ఉన్నత పాఠశాలను నమూనాగా రూపొందించుటకు అవిరళకృషి జరుగుచున్నదని ప్రకటించారు.

రెడ్‌క్రాస్ కౌన్సిలరు శ్రీ బి. రామనాథం నివేదికను సమర్పిస్తూ ప్రథమ చికిత్సా తరగతులు పోలీసు డిప్యూటీకమీషనరు శ్రీ టి పొన్నయ్య ప్రారంభించారని డాక్టర్ హనుమంతరావు శిక్షణను గరపినారని తెలిపారు.

సహాయోపాధ్యాయులు శ్రీ సుల్తాన్ అహమ్మద్, విద్యార్థి సంఘ నాయకులు శ్రీ కె. వెంకటాచలం జూనియరురెడ్‌క్రాస్ ఉద్యమప్రాముఖ్యాన్ని వివరించారు. స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సుదర్శనము కృతజ్ఞత లర్పించారు. పాఠశాల ఎ.సి.సి. కేడెట్లు శ్రీ యూసుఫ్ అలీ నాయకత్వమున ప్రత్యేక వందనము సమర్పించారు.

హైదరాబాదు నగర విద్యాశాఖ అధికారి, శ్రీ సి. సోమసుందరము, రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి శ్రీ యస్. నారాయణస్వామి, మ్యునిసిపల్ కౌన్సిలరు శ్రీ స్వామి, తల్లిదండ్రులసంఘ కార్యదర్శి శ్రీ కె. ఆర్, అబ్బయ్య ప్రభృతులు సభకు హాజరయ్యారు. కార్యక్రమము ప్రధానోపాధ్యాయుని "వందే మాతరం" ప్రార్థనతో ప్రారంభమైంది. శ్రీదత్తాత్రేయరావు బృందము కార్యక్రమం ఆఖరున జాతీయ గీతాలాపనచేశారు.

రీజియనల్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జగన్నాథం యీనెల 19 వ తేదీ నుండి విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టరుగా నియామకంపట్ల హర్షాన్ని ప్రకటిస్తూ పాఠశాలలోని ఉపాధ్యాయ బృందము అల్పాహార విందును గావించినది.

కర్మాగార వార్తా పత్రికల పాత్ర

సోవియట్ యూనియన్‌లోని దాదాపు ప్రతిపెద్ద సంస్థకీ, కర్మాగారాలకీ సొంత వార్తాపత్రికలు వున్నాయి. మూడు నాలుగువేల ప్రతుల వరకూ ప్రచారంలో వుంటాయి.

కర్మాగార పత్రికల్లో "గెయ్‌కా" (మర) అనే పత్రిక 1923లో గ్రియాజ్నోస్క్ మెషిన్-టూల్ ప్లాంటు నుండి వెలువడింది.

ఈ వార్తా పత్రికల్లో ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై వ్రాసిన వ్యాసాలకే ఎక్కువ స్థలంకేటాయించడం జరుగుతుంది. సాంకేతిక అభివృద్ధికి సహాయ పడుతూ క్రొత్తవిషయాలపై శ్రద్ధాసక్తులను కేంద్రీకరిస్తూ సామ్యవాద పోటీ వ్యవస్థయొక్క ప్రభావ సమస్యలనే ఈ పత్రికలు ప్రచురిస్తాయి.

కర్మాగారపత్రిక సహజంగాకమ్యూనిస్టు పార్టీ, కొంసొమోల్ (రెడ్ యూనియన్ సంస్థల కార్యకలాపాలకే ఎక్కువ ప్రాధాన్యము నిస్తుంది. అందువల్లనే, "కిరోవెట్స్" (లెనిన్‌గ్రాడ్‌లోని కిరోవ్ కర్మాగారము నుండి వెలువడే వార్తాపత్రిక) పత్రికలో "కర్మాగార పార్టీ చరిత్రకు ఒక ప్రత్యేక శీర్షికను వినియోగించారు. ఈ కర్మాగార కమ్యూనిస్టుపార్టీ ఎలా స్థాపనయింది, మహత్తర త్యాగాలతో పోరాడి ఎలా వృద్ధి పొంది బలీయమైంది మొదలైన విషయాలను యీ శీర్షికలో తెలియ పరుస్తారు.

ఈ పత్రికలలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలకు ఎక్కువ స్థలాన్ని కేటాయిస్తారు. కార్మికుల స్థితిగతుల అభివృద్ధికీ, యాంత్రీకరణకూ, ఉత్పత్తి విధానాలను స్వయం చలిత యంత్రాలతో కొనసాగించడానికీ, జీవన పరిస్థితులను మెరుగుపరచడానికీ, శిశుపోషణాలయాలు బాలోద్యానవనాల సంస్థకీ ఆరోగ్య కేంద్రాలలోనూ సెలవులు హాయిగా గడుపుకొను కేంద్రాలలోనూ వసతిసౌకర్యాలు కలిగించడానికీ సంబంధించిన విషయాలను యీ పత్రికల్లో ప్రచురిస్తారు. ట్రేడ్ యూనియను కార్యకర్తలు యీ వార్తాపత్రికలకు విధిగా వ్యాసాలు వ్రాస్తారు.

దేశమంతటావున్న పెద్దపెద్ద కర్మాగారాలకు సొంత సారస్వత సంఘాలు వున్నాయి. తరచు కార్మికులు వ్రాసిన గేయాలనీ, కథలనీ యీ కర్మాగార పత్రికలు ప్రచురిస్తాయి. ఇలా ప్రచురించడం వల్ల కార్మికులకు సాహితీ మందిర ద్వారాలు తెరుచుకుంటాయి.

మాస్కోవ్‌స్కీ అవ్‌తోజవోడెట్స్ (మాస్కో ఆటోమొబైల్ కర్మాగార కార్మికుడు) అనే వార్తా పత్రిక వారానికొకసారి "పిల్లలకొరకు"అనే శీర్షికను ప్రచురిస్తుంది. ఎలెక్ట్రోసిలి అనే పత్రికలో ప్రచురితమయ్యే పనిగంటలు అనంతరం సాయంకాలాలుఅనే శీర్షిక పాఠకులు సారస్వత చర్చలకు లేదా పాఠకుల సభలకు హాజరవుకూ ఔత్సాహిక కళాకార్యకలాపాలలో పాల్గొంటూ విరామ సమయాన్ని ఎంత చక్కగా గడుపుకోవచ్చునో సలహా యిస్తుంది. ఇదే పత్రికలో "ఆదర్శ పేమ", "మనసంస్కృతి విశ్వవిద్యాలయము" వంటి ఆకర్షణీయమైన శీర్షికలు వుంటాయి. వెండితెరపై ప్రదర్శితమవుతున్న చిత్రాల సమీక్షలు, ఒక కార్మికుడు వ్రాసిన గ్రంథముపై సమీక్షలు యీ పత్రికలో ప్రచురితమవుతాయి.

కర్మాగారపత్రికలన్నీ కూడా తమ తమ కర్మాగార క్రీడాకార్యకలాపాలకి ఎక్కువ ప్రాధాన్యము నిస్తాయి. కర్మాగారక్రీడాకారుల జయాపజయాలను, కర్మాగారజట్టుల శిక్షణను, క్రీడాకార్యకలాపాలని అనేక వ్యాసాలలో చర్చిస్తాయి. కర్మాగార పత్రిక ఆ కర్మాగారంలోని ఒక విభాగమే. కర్మాగారంలోని యితర విభాగాలు ఎంత ప్రధానమైనవో యీ పత్రిక కూడా అంతప్రధానమైనదే. ఈపత్రిక ద్వారా అందరూ కర్మాగారము యొక్క సమష్టిలక్ష్యానికీ, దేశ సౌభాగ్యానికీ పాటుపడుతారు.

వర్కింగు జర్నలిస్టులకు వేజ్ బోర్డుఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 13

వర్కింగ్ జర్నలిస్టులకు ఒక వేతనాలబోర్డును నియమించినట్టు భారత ప్రభుత్వము ప్రకటించినది.

మధ్యభారత్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. కె. శిడీ ఈబోర్డుకు అధ్యక్షులుగా ఉంటారు.

ఉద్యోగుల తరపున ఒక ప్రతినిధి వర్కింగ్ జర్నలిస్టుల తరపున ఒక ప్రతినిధి మరియు ఇద్దరు స్వతంత్ర వ్యక్తులు ఈబోర్డులో ఉంటారు.

పై అధ్యక్షుని ఆధ్వర్యము క్రిందనే వార్తాపత్రిక పరిశ్రమలోని జర్నలిస్టులు కానట్టి ఉద్యోగులకు ఒక వేతనాలబోర్డు ఏర్పాటు చేయాలని సంకల్పించబడినదని ఆ ప్రకటన పేర్కొంటున్నది.

జర్నలిస్టులు కానట్టి ఉద్యోగులకు ఒక వేతనాలబోర్డు ఏర్పాటుకు తుది స్వరూపము ఇవ్వబడుతుందనీ, త్వరలో ప్రకటింపబడుతుందనీ పేర్కొనబడినది.

వర్కింగ్ జర్నలిస్టుల ఈ వేతనాల బోర్డులో ఈక్రిందివారుకూడా ఉంటారు.

ఉద్యోగుల ప్రతినిధులు: టైమ్స్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజరు శ్రీ పి. కె. రాయ్, బెంగుళూరు ప్రజావాణికి చెందిన శ్రీ కె. ఏ. నెల్తుకల వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులు:

మద్రాసు "మేల్" పత్రికకు చెందిన ఎల్. మీనాక్షి సుందరం (వర్కింగ్ జర్నలిస్టుల భారత సమాఖ్య ప్రధాన కార్యదర్శి), కలకత్తా స్టేట్స్‌మెన్ పత్రికకు చెందిన శ్రీ కేదార్‌ఘోష్ (వర్కింగ్ జర్నలిస్టుల భారతసమాఖ్య కోశాధికారి) స్వతంత్ర సభ్యులు శ్రీయుతులు భక్తదర్శన్, (పార్లమెంటు సభ్యులు), శ్రీ పి. బ్రహ్మయ్య (ఛార్టర్డు అకౌంట్సు భారత సంస్థ మాజీఅధ్యక్షులు).

ఈబోర్డు హెడ్‌క్వార్టర్సు ఇండోరులో ఉంటుంది.

పాఠశాలలో షిఫ్టు పద్ధతి తొలగింపు

గతవారం నుండి పాఠశాలలో షిఫ్టు పద్ధతిని తొలగించుట ద్వారా 20 తరగతులకు కూర్చునే సౌకర్యంలుగజేయవలసిన సమస్యఉత్పన్నమవడంతో తల్లిదండ్రుల సంఘ సంఘాధ్యక్షుడు శ్రీ షర్ఫుల్ హాఖ్ అధ్యక్షతన ప్రత్యేక సమావ

నాణ్యతను చెప్పుకోవలసినప్పుడు...

రామ్ డ్రెసెస్

పేరు మందుంటుంది

ఎందువల్లనంటే
ఉన్నతశ్రేణికి చెందిన 'కాన్వారైజ్డ్' బట్టలు-100% టెరిలీన్ ఉపయోగించబడుతాయి
రామ్ డ్రెసెస్ వాటి ఖరీదుకు తగ్గ విలువను యదార్థంగా కలిగినవి
వాటికోసం మీ పూళ్ళోవున్న రెడీమేడ్ దుస్తుల వ్యాపారిని అడగండి.

తయారు చేయువారు:
ఎస్.బి. రామ్ అండ్ కో
21/1 ఇండస్ట్రియల్ ఏరియా, ఆజామాబాద్, హైదరాబాద్.

దీపావళికి అధునాతన డిజైనులు
మణిలాన్, బాబాసూట్స్, ఫ్రాక్స్, పులెన్ దుస్తులు, మేజోళ్ళు
సేల్స్ అండ్ షోరూమ్
సుల్తాన్‌బజార్ క్రాస్, హైద్రాబాద్
కొత్తగా తెరువబడినది
7-2-652, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్
(A. A)

సున్నితముగాను, నిరవధికంగాను వ్రాయుటకు
క్రెస్ట్ పెన్స్ (రిజిష్టర్డు)
నమ్మకంగా, మన్నిక అయినవి
సోల్ ఏజంట్లు:
క్రెస్ట్ పెన్ కంపెని
15-6-567, సిద్ధంబర్‌బజార్: హైద్రాబాద్-12.
(SABA)

త్వరితముగా, సురక్షితముగా, పొదుపుకొరకు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ యొక్క
ఓవర్‌నైట్ పార్సిల్స్ సర్వీసుద్వారా
మీ పార్సిల్స్ బుక్ చేయండి
హైద్రాబాద్ - విజయవాడ మధ్యన
15-11-1963 నుండి ప్రవేశపెట్టబడుచున్నది
నేడు బుక్ చేయండి - రేపు ఉదయం తీసుకోండి.
రేట్లు: కిలోకు 0-08 న.పై. లు, 80 నుండి 100 కిలోలకు రు. 6-40
100 కిలోలు అంతకు పైగా వున్న యెడల అసలురేటు పైన 20 శాతం తగ్గింపు
హైద్రాబాద్ మరియు విజయవాడలలో అన్ని రోజులలో
ఉ॥ 9-00 నుండి రాత్రి 7-00 గం. వరకు బుకింగ్ మరియు డెలివరీ గలదు.
వివరములు పొందండి:
చీఫ్ ఇన్‌స్పెక్టర్, సిటీ బస్‌స్టేషన్, హైద్రాబాద్.
చీఫ్ ఇన్‌స్పెక్టర్, విజయవాడ బస్‌స్టాండ్ వద్ద, విజయవాడ.

సాగరానికి దారిచూపే సాగర జ్యోతులు

ఇండియా తీరం పొడుగునా దీపగృహాలు

భారతదేశం మూడు వైపుల 4,340 మైళ్ళ పొడవున ఉన్న సుదీర్ఘ సముద్రతీర ప్రాంతాల లోనూ, సముద్ర తీరానికి దూరముగా ఉన్న దీవులలోనూ ఒంటరిగా కిక్కుబిక్కుమంటూ ఉండే దీప గృహాలలో వందలాది వేలాది ఉద్యోగులు నిరంతరము పనిచేస్తూ సముద్ర ప్రయాణం, సముద్రంపై జరిగే వాణిజ్యాల, విషయములోనూ నావికుల విషయములోనూ భద్రత కల్పించేందుకు తమ జీవితాలనే అంకితం చేసుకొంటున్నారు.

దీపనౌకలు, ధ్వని గుర్తులు, జలాంతర్గామి సిగ్నల్సు, పెద్ద బంతుల్లా సముద్రజలములో తేలుతూ కన్పించే బాయిస్ మొదలైన వాటితో సహా నౌకాయానికి మార్గదర్శకముగా సహాయకముగా ఉండే అన్ని సాధనాలు ఈదీప గ్రహాల క్రిందకే వస్తాయి. దీప గృహాలు సముద్ర తీరములోనూ, సముద్రములోనూ, ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి వీటి విషయమై నౌకలకు తెలియ చేస్తాయి.

ఆయా ప్రదేశాలకు దూరముగా తొలగి ప్రయాణము చేస్తుంటాయి నౌకలు. నావికులుకూడా సుదూరం నుంచే దీపగృహాన్ని గమనిస్తారు. సముద్రములో ఎటు రావాలో, సముద్ర రహదార్ల వెంట ఎటు ప్రయాణము చెయ్యాలో స్పష్టమైన గుర్తులతో నౌకలకు సిగ్నల్సు ఇస్తాయి ఈ దీప గృహాలు. అండమాన్, నికోబార్, మినికాయ్ దీవులతోసహా భారతదేశం కోస్తా వెంట అక్కడా అక్కడా మొత్తము 1900 దీప గృహాలు నెలకొల్పబడి ఉన్నాయి.

భారత దేశానికి పశ్చాత్రాజ్యం రాక పూర్వము దీప గృహాలలో ఎక్కువగా పెట్రోలియం ఆవిరితోమండే దీపాలు, మధ్య మధ్య వెలుగు కన్పించే అసిటలెన్ వాయువుతో మండే దీపాలు, కాన్వాత్తి దీపాలు మొదలైనవి ఉండేవి. దీప గృహాలకు సంబంధించిన ఇంజనీరింగు శాస్త్రంలో గత దశాబ్దములో గొప్ప అభివృద్ధి సాధించిన ఫలితముగా నావికులకు పూర్వము కంటె ఉత్తమ సౌకర్యాలు కల్పించేందుకుగాను అనేక రకాల క్రొత్త సాధన సామగ్రులు, పరికరాలు దీప గృహాలలో ఏర్పాటు చెయ్యడము జరుగుతున్నది.

మన దేశానికి స్వాతంత్ర్యము రావడముతోనే అగాధ సముద్ర జలాలపై ప్రయాణముచేసే స్టీమర్లు, కోస్తావెంట తిరిగే మధ్యరకము, చిన్న రకము స్టీమర్లు, నాటు పడవలు - ఈ నాలుగు రకాల నౌకలకు రక్షణ కల్పించవలసి ఉంటుందని గుర్తించడము జరిగింది.

పంచవర్ష ప్రణాళికలు

నానాటికీ పెరుగుతున్న నౌకల రద్దీకి సంబంధించి నౌకాయాన అవసరాలు తీర్చడానికిగాను 1952 లో సమగ్రమైన దీప గృహాల అభివృద్ధి కార్యక్రమము ఒకటి రూపొందించబడింది. ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలములో క్రొత్తగా కొన్ని దీప గృహాలను నెలకొల్పడం, అనేక దీప గృహాలను అభివృద్ధి పరచి ఆధునిక పద్ధతులలో మార్పులు కూర్పులు చెయ్యడము జరిగింది. ఫలితంగా అప్పటికి మొత్తము 85 దీప గృహాలు పని చేస్తున్నాయి.

ద్వితీయపంచవర్ష ప్రణాళికా కాలములో మూడు మోటారు లాంచీలు, ఒక చిన్న లైట్‌హౌస్ టెండరు కాక రేడియో బీకన్‌లు, వి. హెచ్. ఎఫ్. ఆర్. టి. సెట్లు, దీపము అమర్చిన, దీపాలు అమర్చనిబాయిస్‌వంటి నౌకా మార్గదర్శక పరికరాలతోసహా మొత్తం 70కి పైచిలుకుగా క్రొత్త దీపగృహాలు నిర్మించడము జరిగింది.

అత్యంత ఆధునికమైన హార్బర్ రాడార్ యంత్రము కాండ్లా లో ఏర్పాటు చేశారు. ప్రపంచములో మరెక్కడా ఇటువంటి యంత్రము నెలకొల్పబడలేదు. ఇదే విధముగా పశ్చిమ కోస్తా ప్రాంతములో భాట్కూరులో హిమపాతము గురించి హెచ్చరికలు చెయ్యడానికి ఉపయుక్తమయ్యే ఆరు వైబ్రేటర్లుకల ఎలక్ట్రో మాగ్నటికు సిగ్నల్ నెలకొల్పడం జరిగింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలములో సుమారు 150 దీప గృహాలు, ఇందు నిమిత్తము ఇతర భవనాలు నిర్మించడానికి 30 దీప గృహాలలో దూరమునుంచి నౌకలను, సముద్ర వాతావరణాన్ని గమనించడానికి ఉపయోగపడేదృశ్యపరికరాలనుఏర్పాటు చెయ్యడానికీ, ఆరు ఎం.ఎఫ్., వి.ఆర్. ఎఫ్. రేడియో కేంద్రాలను నెలకొల్పడానికీ, రెండు ధ్వనిసిగ్నల్స్‌ఏర్పాటు చెయ్యడానికి ఇవికాక అయిదు తేలికరకము నౌకలు, ఒక లైట్ హౌస్ టెండరు, మోటారు లాంచీలు, దాదాపు ఒక వంద బాయిస్, నీళ్లల్లో తేలే ఇతర సాధనాలు సేకరించడానికి ఒక కార్యక్రమము రూపొందించబడింది.

ప్రస్తుతం అమలు జరుగుతున్న ముఖ్యమైన ప్రాజెక్టులలో ఒకటి డెక్కానావిగేటర్ లైనులు నిర్మాణము, ఇందులో అత్యంతఆధునికమైన రేడియో పరికరాలు అమర్చబడతాయి. ప్రతిలైనులోనూ 550 అడుగుల ఎత్తు ఉండే గోపురంతో ఒక ప్రధానకేంద్రం, 350అడుగుల ఎత్తు గోపురాలతో రెండు అనుబంధ కేంద్రాలు ఉంటాయి. పశ్చిమ కోస్తా తాలూకు లైనునిర్మాణం ఇప్పటికే పూర్తి అయ్యింది.

ఈ లైను బొంబాయి రేవుకు, కచ్ సింధు శాఖకు వెళ్ళే దారులను కలుపుతోంది. వచ్చే సంవత్సరం మధ్యలో పూర్తి కానున్న తూర్పుకోస్తా లైను కలకత్తా, విశాఖపట్నం రేవులకు కలుపుకొంటూ వెళ్లుతుంది. ఈ రెండు లైన్ల నిర్మాణానికి రూ. 98 లక్షలు ఖర్చుకాగలదని అంచనా. ఇటువంటి లైనులు నిర్మించడం ఒక్క భారత దేశంలోనేకాక మొత్తము ఆసియాలోనే ఇదే ప్రథమం.

కచ్‌సింధుశాఖలో ప్రవేశించడానికి ముందు ఒకచోట సముద్రం మెరక వేసింది. దీన్ని లుషింగ్టన్ బోఆప్ అంటారు. ఆ ప్రాంతాలలో నౌకాయానానికి ఈ ప్రదేశం ఒక పెద్ద ఆటంకముగా ఉంటున్నది. ఈ ప్రదేశాన్ని గుర్తించి నౌకలకు హెచ్చరిక చెయ్యడానికి ఇక్కడ ఒక దీపగృహం నెలకొల్పడానికి తలపెట్టబడింది. ఇది మరొక ప్రధానమైన ప్రాజెక్టు.

ఇక్కడ సముద్రంలోతు 50 అడుగులు. మరో 50 అడుగుల ఎత్తుకు పెరటాలు ఎగసిపడుతుంటాయి. ఇక్కడ దీపగృహ నిర్మాణానికిగాను స్థలపరిశీలనలు నిర్వహించబడినాయి. ఇక్కడ 180 అడుగుల ఎత్తున దీప గృహం నిర్మించడానికి ఉద్దేశిస్తున్నారు.

అమలుపరచవలసి ఉన్న మరో ముఖ్యమైన ప్రాజెక్టు ఇది. సుమారు రూ.150లక్షల ఖర్చుతో యుగోస్లావియాలో 1554 టన్నుల బరువుగల లైట్‌హౌస్ టెండరు నిర్మాణం. ఈ నౌకలో సముద్రంలో అక్కడక్కడ బాయిస్ ఏర్పాటుచెయ్యడానికీ, నీటిలో తేలుతూ వాటిఅంతట అవే వెలుగుతుంటే దీపాలు, హెలికాప్టరు విమానం దిగడానికి ఆశ్రయం, దీపాలు మొదలయిన పరికరాలకు మరమ్మతులు చెయ్యడానికీ సాధన సంపత్తి సమకూర్చబడునుంది. 70 మంది నావికులు ఇందులో ప్రయాణం చెయ్యవచ్చు. ఇలాంటి నౌక నిర్మించడము ఇదే ప్రథమం.

ఈ రంగంలో ఎదురయ్యే వివిధ సమస్యలను పరిష్కరించడానికీ, చిక్కులను తొలగించి క్రొత్తఏర్పాట్లు చెయ్యడానికిగాను దీపగృహాలు, దీప నౌకల శాఖ విస్తృతమైన పరిశోధన ప్రారంభించవలసివచ్చింది. ఈ శాఖ దీపగృహాలకు సంబంధించి ఇంజినీరింగు రంగంలో సాధించిన అభివృద్ధిని గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ ఉంటోంది. ఈ శాఖ పరిశోధన కృషి ప్రయోగాల నిమిత్తం కలకత్తాలో దృక్కాన్త్ర ప్రయోగశాల నెలకొల్పింది. ఇంజినీరింగ్ రంగంలో ఈ శాఖ పరిశోధనకృషి ఫలితంగా అనేక క్రొత్త విషయాలు కనుగొనడంకూడా జరిగింది.

సిబ్బందికి శిక్షణ

దీపగృహంలో పనిచేసే సిబ్బందికి శిక్షణఇవ్వడం చాలా కష్టమైన పని. దీపగృహాల నిర్వహణ, వీటికి సంబంధించిన పరిశోధనవంటి విషయాలలో ఎదురయ్యే వివిధసమస్యలను పరిష్కరించడానికి అవసరమయ్యే ప్రత్యేక శిక్షణఇచ్చే సంస్థ ప్రపంచంలో ఎక్కడాలేదు. వివిధ అంశాలలో వివిధ కేంద్రాలకుపోయి శిక్షణపొందవలసి వస్తూ వచ్చింది.

ఈ ఇబ్బంది తొలగించే నిమిత్తము దీపగృహాల నిర్వహణలో ఉన్నత ప్రమాణాలు సాధించడానికి సర్వీసులో మంచి ప్రావీణ్యం కలుగచెయ్యడానికీగాను ఈశాఖ కలకత్తాలో ఒక శిక్షణకేంద్రం నెలకొల్పింది. ఆధునిక శాస్త్ర సాంకేతిక పురోభివృద్ధిని గురించి తెలియచేయడానికిగాను పునశ్చరణతరగతులు ఏర్పాటుచెయ్యడమే కాకుండా ఈ కేంద్రంలో దీపగృహాలలో క్రొత్తగా పనిలో చేరే సిబ్బందికి శిక్షణ సౌకర్యం కూడా కలుగచేస్తున్నారు.

దీపగృహాలలోఉండే వివిధ పరికరాలకు ఇతర సాధన సామగ్రులకు మరమ్మతులు చెయ్యడానికిగాను కలకత్తా బొంబాయి, మద్రాసు, జామ్‌నగరులో లైట్‌హౌస్ వర్క్‌షాపులు నెలకొల్పబడినాయి. ఈ వర్క్‌షాపులో ప్రత్యేకమైన కొన్ని విడిభాగాలు తయారవుతున్నాయి. పలు రకాల దీపగృహసామగ్రులు కూడా భారతదేశములోనే తయారు చెయ్యడము ప్రారంభించడంతో మనకు ఎంతో విదేశీ మారక ద్రవ్యం కూడా ఆదా అవుతున్నది.

భారతదేశం ఇంతకు ముందువరకు దీప సామగ్రులు, ఇతర విడిభాగాలు పూర్తిగా విదేశాల నుంచే తెప్పించుకొంటూ వచ్చింది. అందువల్ల మనకు ఎంతో విదేశీ మారక ద్రవ్యం ఖర్చు అయ్యింది. ఇటువంటి సామగ్రులు పెద్దఎత్తున దేశంలోనే తయారుచేసే నిమిత్తం దీపగృహ వ్యవహారాలశాఖ రూ. 28లక్షల ఖర్చుతో కలకత్తాలో ఒక ఫ్యాక్టరీనిర్మించడానికి ఉద్దేశిస్తున్నది.

—....

జాన్, నవం 13

భారత ప్రభుత్వ ఆహ్వానముపై పశ్చిమజర్మనీ ఆర్థిక సహకారశాఖ మంత్రి వాల్టర్ స్కీమ్ 15 దినాలపర్యటనకై ఈనెల 22న ఢిల్లీరానున్నారు.



హైదరాబాద్-ఎ

శుక్రవారం నవంబరు 15

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 4-30 నాదస్వరం (మద్రాసు నుండి రిలే), 6-00 దీపావళి నేయమాల, 6-15 వాద్యగోష్ఠి దీక్షితుల కృతులు), 6-30 సుప్రభాతం: నేయ నిరంజనం (పాట) రచన: దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: దీక్షితుల దేవికీర్తనలు,6-55 సూక్తిముక్తావళి:ఖురాన్-ఇ-షెరీఫ్, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము 'విజయవాడ నుండి రిలే), 7-30 మీనాక్షి రామనాథన్, 7-45 ఎమ్. కె. రావు: వీణ, 8-00 అం-వా, 8-15పంచలింగేశ్వర సంగీత రూపకం రచన: వారణాసి రామమూర్తి రేణు సమర్పణ: పి. కుప్పుస్వామి, 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మ॥ 12-30కార్మికుల కార్యక్రమం, [విజయవాడ నుండిరిలే], 1-00వనితావాణి [విజయవాడనుండిరిలే], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10ఉ-వా 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (హిందీ), 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 8-40 ఢిల్లీ నుండి రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సి. వి. రామన్ ప్రసంగము, 9-45 ఎమ్.కె.రావు: వీణ, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైద్రాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 2-00 వాతావరణ సూచన, వీణాయుగళం: నిలయ విద్వాంసులు, 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము 9-15 భారత్ - చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 9-45 మీనాక్షి రామనాథన్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-00 దీపావళిరూపకం, 6-30 సుభోదయం, 6-35ప్రసారవిశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము, 7-30 దీక్షిత స్తుతి: పొన్నయ్యాపిళ్ళై, వాసుదేవాచార్య కృతులు, 8-00 అం-వా, 8-15 పంచలింగేశ్వర రూపకం (హైదరాబాదు నుండి రిలే), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి(స్త్రీలకార్యక్రమం దివ్వెల సంగీతం) సంగీత రూపకము రచన: సి. నారాయణరెడ్డి పాల్గొనువారు: ఎస్. గోపాలతర్నం, వి. లక్ష్మి, ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు, వోలేటి వెంకటేశ్వర్లు, ఎస్. గోవిందాచారి, "చైనా సోదరి లేఖ", 1-40హిం-వా, 1-50తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమం గ్రామీణ రేడియో వ్యవసాయ గోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము (హైదరాబాదు నుండి రిలే), 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8-40 ఢిల్లీ నుండి రిలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 స్వరలహరి, 9-30 సి. వి. రామన్ ప్రసంగం, 9-45 దీక్షితర్ కృతులు: ఎస్. సి.వి. జగన్నాథాచార్యులు, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

పోచంపాడుప్రాజెక్టుకు అధిక నిధులు

సంపాదనకు పార్లమెంటు సభ్యులు కృషిచేయాలని నిర్ణయం

హైదరాబాద్, నవంబరు13

సికింద్రాబాదులో జోనల్ రైల్వే కార్యాలయం ఏర్పాటు పోచంపాడు, 1957 పబ్లిక్ ఎంప్లాయిమెంటు, మరియు ఇతరప్రధాన సమస్యలను తెలంగాణా పార్లమెంటు సభ్యులు నిన్న ఇక్కడ అసెంబ్లీ కమిటీ గదిలో చర్చించారు. శ్రీ హయగ్రీవాచారి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ టి. రంగారెడ్డి, పి. నర్సారెడ్డి, బి. లక్ష్మీకాంతరెడ్డి, బి, లక్ష్మీకాంతరావు ఈ సమావేశానికి హాజరైనారు.

షెడ్యూలుజాతుల జాబితాలో లంబాడీలను చేర్చడం, అదనముగా ప్రభుత్వ నిధులు కేటాయించడంపై చర్చించారు. సికింద్రాబాద్‌లో గాంధీ ఆసుపత్రి ఉన్న ప్రస్తుత భవనాన్ని రైల్వేకు ఉంచి దానిమరో తగుభవనంలో నెలకొల్పే విషయాన్ని పరిశీలించారు.

త్వరలో పోచంపాడు ప్రాజెక్టును పూర్తిచేయడానికిగాను అధిక నిధులు మంజూరుకు కేంద్రప్రభుత్వంతో ప్రస్తావించే విషయంలో పార్లమెంటు సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అభిప్రాయ పడ్డారు.

—....

ఒరిస్సాలో కలరావల్ల 869 మంది మృతి

భువనేశ్వర్, నవం 13

గత అక్టోబర్ ఒకటి నుండి ఇంత వరకు ఒరిస్సాలో కలరా వ్యాధికి గురియై 869మంది మరణించినట్లు అధికారికంగా పేర్కొనబడినది.

4 వ సంయుక్త వారం
విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)
ప్యార్ కియాతో డర్నాక్యా



తా॥ పద్మినీకపూర్, బి. సరోజాదేవి, ప్రాణ్, సుభాషోలె, ఆగ, పృథ్వీరాజ్‌కపూర్, ఓంప్రకాష్, హెలెన్, నజీర్ హుసేన్.
నిర్మాణం: మరియు దర్శకత్వం: బి. ఎస్. రంగా
సంగీతం: రవి పాటలు: షకీల్
నారంగ్- హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.
మనోహర్- సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
మరియు మోహన్- బారంగాబాద్
విజయ- లాతూర్
ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

ఏ వ సంయుక్త వారం
ఎవరెస్టు పిక్చర్స్: **సునేరినాగిన్**
(కలర్‌లో 9 రీల్స్ గలవు)
దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.
రాయల్ హైద్రాబాద్ **కృష్ణా** హైద్రాబాద్ **నటరాజ్** సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

8 వ సంయుక్త వారం
ఫిల్మ్స్ అండ్ టెలివిజన్ (62)
*** ఉస్తాదోంకే ఉస్తాద ***
తా॥ అశోక్ కుమార్, ప్రదీప్ కుమార్, షకీల్, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్.
పాలెస్- హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
అలంకార్- సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-30
—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

6 వ సంయుక్త వారం
విరల్ ప్రొడక్షన్స్:
గురువును మించిన శిష్యుడు
తా:కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రాజశ్రీ.
నిర్మాత మరియు దర్శకుడు: బి. విఠలాచార్య.
అశోక్- హైద్రాబాద్ **రాజేశ్వర్**- సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు లక్ష్మి- వరంగల్. —పూర్ణా విడుదల.

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్

రాజ్యంపిక్చర్స్...
నర్తనశాల
మహాభారతంలోని విరాటపర్వం
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30.

మీ శిరోజములకు క్రొత్త శోభ
స్వస్తిక్
పెర్ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్
శిరోజములను మృదువుగాను సొగసుగాను వుంచుతుంది



కొద్దిగా స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్‌ను శిరోజాలకు రాస్తుకోండి. శిరోజములను మూడు భాగాలుగా విభజించండి; మధ్యభాగమును పైకెత్తి నునిపెట్టి పీటగా ప్రక్కకు తుడ్చండి. మిగతా రెండుభాగములను అడ్డుగా ఆ చుట్టు చుట్టూ రెండువైపులా తుడ్చండి ఆలంకార వస్తువుతో ఆ చుట్టును శృంగారించండి. చుట్టు ప్రక్కలవైపు వెనుకభాగమును దువ్వెనతో మృదువైన శిరోజములకు సొగసుగా అందమైన స్టయిల్ సమకూర్చుకోండి.



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.
Shilpi SOM 5 Tel.

విద్యానగర్ మహిళా మండలి వార్షికోత్సవం

హైదరాబాద్, నవం 13

నవంబరు 10 వ తేదీన శ్రీమతి ఎల్లాప్రగడ సీతారుగారి అధ్యక్షతన కింద విద్యానగరు మహిళా మండలి 6 వ వార్షికోత్సవ సభ జరుపబడినది. శ్రీమతి ఆవుల జయప్రదాదేవి, శ్రీమతి దుళ్ళ శారదాదేవి, శ్రీ దేరుకువాడ నరసింహారావు, శ్రీ పంతులు "స్త్రీలు కర్తవ్యము" అను విషయముపై ఉపన్యసించిరి.

వార్షిక నివేదిక, విశేష కార్యక్రమము బహుమతులు పంచుట మొదలగు కార్యక్రమం తరువాత అధ్యక్షునకు సభా సదులకు కృతజ్ఞతా వందనములు జాతీయ గీతముతో సభ జయప్రదముగా ముగిసినది.

జగత్యాలలో సినీ నటుడు నాగభూషణం సన్మానం

జగత్యాల, నవంబరు 13

నవంబర్ 10 వ తేదీన జగత్యాల పట్టణములో "రక్త కన్నీరు" డ్రామా ప్రదర్శించడానికి విచ్చేసిన సినీ నటుడు శ్రీ నాగభూషణంను స్థానిక లలిత కళా సమితి ఆహ్వానించి సన్మానించినారు. ఈ సన్మాన సభకు తాలూకా వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షుడు శ్రీ వనమాలలక్ష్మణ్ అధ్యక్షతవహించిరి

లలితకళా సమితి అధ్యక్షుడు శ్రీ యం. గంగారాం స్వాగతోపన్యాసము తదుపరి సమితి కార్యదర్శి శ్రీ ఎ. మహీరాజు సన్మాన పత్రమును చదివి శ్రీ నాగభూషణంకు సమర్పించిరి. నటుడు శ్రీ నాగభూషణం సహృదయ కళాకారుల సన్మానమును సంతోషముగా స్వీకరిస్తూ కళాకారులకు ప్రేమపూర్వకమైన స్నేహభావాలను వెలుబుచ్చిరి.

శ్రీ వనమాల లక్ష్మణ్ అధ్యక్షోపన్యాసము గావించుతూ పూర్వము కళాకారులను రాజులు, రారాజులు మరియు చక్రవర్తులు పోషించి సన్మానించేవారు కాని ప్రజాస్వామ్యములో ప్రజలే ఈ భారము వహించవలసియుంది. అందుకే ఈనాడు కళాకారులు ఎక్కడికివెళ్ళినా ప్రజలే ఘనంగా సాంగతం చెప్పుతు సన్మానించటం జరుగుచున్నది కళాకారులు దేశానికి ఎన్నోవిధాల తోడ్పడుచున్నారు. కాబట్టి వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రజలపై కలదనిరి. సమితి సభ్యులు శ్రీ జి. వి. చిరంజీవి కృతజ్ఞతలు తెలిపిరి.

హనుమకొండలో గాయపడిన బాలుని మృతి

వరంగల్, నవం 13

నిన్న హనుమకొండలో ఒక జాతా సంచారుకాణంలో అగ్ని ప్రమాదం వల్ల ఒళ్ళుకాలి ఆసుపత్రిలో చేర్చబడిన 7గురిలో ఒక పిల్లవాడు గత రాత్రి చనిపోయాడు.

మున్సిపల్ కమిషనర్ల, అధ్యక్షుల, హెల్తు ఆఫీసర్ల సప్తమ సంయుక్త సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

3 కోట్ల మందికి సుపోషకాహార సౌకర్యం

బాలల దినోత్సవంనాడు మరో 5 రాష్ట్రాలకు విస్తరణ

న్యూఢిల్లీ, నవం 13

ప్రపంచ శిశు సంక్షేమ నిధి, ప్రపంచాహార సంస్థ, ప్రపంచారోగ్య సంస్థల సహకారంతో భారతదేశం అమలు జరుపుతున్న సుపోషకాహార కల్పన కార్యక్రమం నవంబరు 14 వ తేదీన (బాలల దినం) మరో 5 రాష్ట్రాలకు విస్తరింప చేయబడుతుంది. ఫలితంగా 22 సమాజ వికాస బ్లాకులలోని సుమారు 3 కోట్ల మందికి ఆ కార్యక్రమము ప్రయోజనాలు లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్. మద్రాసు, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్‌లలో ఈ కార్యక్రమం రెండేళ్ళనుంచీ అమలులో వున్నది. ఇప్పుడు, మైసూరు, మధ్యప్రదేశ్, పంజాబు, కేరళ, హిమాచల ప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరింప చేయబడుతుంది.

గ్రామ ప్రజల పోషక శక్తిని పెంపొందించడానికి క్రమబద్ధంగా జరుగుతున్న తొలి ప్రయత్నం యిది. చేపలు, కోళ్ళు, పాలు, కాయకూరలు మొదలైన రక్షితాహారాల ఉత్పత్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. ఆ విధంగా ఉత్పత్తి అయిన వాటిలో కొంత భాగం పాఠశాలలలోచేరే వయస్సురాని వారికీ, పాఠశాలా విద్యార్థులకూ, గర్భిణీ స్త్రీలకూ, పాలుతాగే పిల్లల తల్లులకూ ఉచితంగా యిస్తారు, మాంస కృత్తులు ఎక్కువగాగల ఈ ఆహార వస్తువుల వాడుక వారికి క్రమంగా అలవాటు చేయడం ప్రధానోద్దేశ్యం.

వాడశాలలలో పెరటి తోటలను పెంచి, విద్యార్థులకు సుపోషకమైన మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తారు. రక్షితాహారాలను సశాస్త్రీయ పద్ధతులలో, ఉత్పత్తి చేయడం, నిలవ చేయడం, మొదలైన పద్ధతులను గ్రామ ప్రజలకు బోధపరచడం జరుగుతుంది.

చిన్నతనంలో సుపోషకాహారం లేని కారణంగా భవిష్యత్ తరాల వారి ఆరోగ్యం దెబ్బతింటున్నదని గుర్తించడంవల్లనే, సుపోషకాహార ఉత్పత్తి కార్యక్రమం తలపెట్టబడింది. తగినన్ని చర్యలు తీసుకోకపోతే, 1966 నాటికి పోషణకు సంబంధించిన తీవ్రమైన లోపాలు ఏర్పడతాయి. ఆహారంలో అవసరమైన కాయకూరలలో 46 శాతం, పాలు, పళ్ళు, చేపల విషయంలో మరికొంత పెచ్చు శాతం లోటు ఏర్పడగలదు.

ఈ విస్తరణ కార్యక్రమానికి సంబంధించిన ఒడంబడికపై 1963 ఫిబ్రవరి 28 న సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకంటె తిన్నంకాకపోయినా, దీనికి ప్రత్యేక లక్షణం ఒకటున్నది. సుపోషకాహారాల ఉత్పత్తి పెంపుదలకు తోడ్పడమే కాకుండా, విస్తరణ సిబ్బందీ, గ్రామ ఆరోగ్య కార్యకర్తలూ, సహాయ కార్యకర్తలూ, పంచాయితీ రాజ్య సంస్థల సభ్యులూ, గ్రామ యువజన, మహిళా నాయకులకూ, పోషక శక్తి పెంపుదల సిద్ధాంతాలలో శిక్షణ యిస్తారు.

ఈ కార్యక్రమం అమలుజరుగుతున్న నాలుగు రాష్ట్రాలలోనూ, మద్రాసు రాష్ట్రంలో మాత్రం శిక్షణ కార్యక్రమం అమలులో వుంది. ఇప్పుడు శిక్షణకు ప్రత్యేక ప్రాముఖ్యం యిచ్చినందున సుమారు 182 సమాజ వికాస బ్లాకులలో శిక్షణ కార్యక్రమం అమలు జరుపనున్నారు. శిక్షణార్థులకు ఈ బ్లాకులు క్షేత్ర ప్రయోగ కేంద్రాలవలె వుపయోగ పడతాయి. 182 శిక్షణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి.

గవిద్యా, శిక్షణ సంస్థల వివిధ స్థాయిలలోనూ, పోషక విద్య పాఠ్యాంశాలలో చేర్చబడుతుంది. తక్కువ ఆదాయ వర్గాలకు పెచ్చు ప్రయోజనాలు కలగించడానికి ఈ కార్యక్రమంలో ప్రాముఖ్యం యివ్వబడింది. ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచే బాధ్యత కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖది. సమాజ వికాస బ్లాకులు, అనుబంధ శాఖలూ, రాష్ట్రాలలో ఈ కార్యక్రమ నిర్వహణను ఆజ్ఞాయిషీ చేస్తాయి. ఈ కార్యక్రమాన్నికయ్యే వ్యయాన్నిబట్టి యిది ఎంతటి భారీ కార్యక్రమమో వూహించవచ్చును. మొత్తంమీద ప్రపంచ శిశు సంక్షేమ నిధి యిచ్చే మొత్తం 1 కోటి డాలర్లు.

రాష్ట్ర ప్రభుత్వాలు ఎంచుకున్న ఒక్కొక్క బ్లాకులో ఈ కార్యక్రమ నిర్వహణకు రు. 2.31 లక్షలు ఖర్చు పెడతాయి. దీనికి తోడు, శిక్షణ సంస్థలలోనూ, ఉత్పత్తి క్షేత్రాలలోనూ సౌకర్యాలను పటిష్ఠం చేస్తాయి. ప్రపంచాహార సంస్థ, ప్రపంచారోగ్య సంస్థ, పోషక రంగానికి సంబంధించిన వివిధ విషయాలలోనూ ప్రవీణులైన వారినీ, బోధనా పరికరాలనూ సమకూరుస్తాయి.

ప్రపంచ శిశు సంక్షేమ సంస్థ సమాజ వికాస బ్లాకులకు వాహనాలనూ, పరికరాలనూ, సప్లయిలనూ సరఫరా చేస్తుంది శిక్షణ సంస్థలకు బోధనా పరికరాలనూ, ప్రయోగ సామగ్రిని, శ్రవ్య దృశ్య విద్యా పరికరాలనూ సమకూరుస్తుంది.

ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలుజరగడానికి యిందుకు సంబంధించిన యితర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో తీవ్రతర కృషి జరగాలి. ఈ కార్యక్రమంలో పాఠశాలలు ముఖ్య పాత్ర వహించాలి. పాఠశాలలలోనిపెరటితోటలలో పోషకవిద్యను ప్రదర్శన పూర్వకంగా బోధిస్తారు, గ్రామ పారిశుద్ధ్యం, ఆరోగ్య విద్యా కార్యక్రమాలతో ఈ కార్యక్రమాన్ని జతపరచాలన్న సూచన ఒకటి వున్నది. తద్వారా పాఠశాలా విద్యార్థుల ఆరోగ్యం, పోషక శక్తి పెంపుదలలకు దళవారీ కార్యక్రమం రూపొందించబడగలదు.

కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ సాంస్కృతి కోత్సవాల సమాప్తి

(గోలకొండప్రతిక ప్రత్యేక విలేఖరి)

వనపర్తి, నవంబరు 13

స్థానిక కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ విద్యార్థి సమిమూడు రోజుల సాంస్కృతికోత్సవాలు నవంబర్ 11వ తేదీతో ముగిశాయి. మూడు రోజుల సమావేశానికి పాలిటెక్నిక్ ప్రిన్స్పాల్ శ్రీ కె. రామారెడ్డి అధ్యక్షత వహించారు. శిరోమణి, శ్రీ పి. రామచంద్రుడు (సంస్కృతాధ్యాపకులు, ఆర్ట్సు, సైన్సు కళాశాల, వరంగల్) సాహిత్యంలోని రసాలను గూర్చి ఉపన్యసించారు.

అనంతరము శిల్పి గాయపడిన సైనికుడు, మాంత్రికుడు ఏక పాత్రాధినయాలు ప్రదర్శితమయ్యాయి. చీకటి తరలు అను నాటిక గూడ ప్రదర్శింపబడినది.

మూడు రోజుల్లో మొత్తం 6 నాటికలు ప్రదర్శింపబడినవి. ఇందొకటి ఆంగ్లనాటిక. తెలుగులో ప్రదర్శింపబడిన నాటిక లైదింటిలో "దురాశాపాశం" అను నాటిక మిక్కిలి ఉత్తమంగా యుండింది. దానిలోని రవణయ్య పాత్రధారికి అత్యుత్తమ నటనకు ప్రథమ బహుమతి ప్రకటింపబడింది.

మూడురోజులూ స్థానిక విద్యార్థులతదితరులకు ఒక ఉత్సవముగా లకు, విద్యాభిమానులకు, గడిచింది. ప్రతిరోజుహాలు క్రిక్కిరిసిఉండేది.

వనపర్తి సంస్థానముగా కవి, పండితులను పోషించి సత్కరించి మిక్కిలి ప్రసిద్ధి పొందింది. నాటి వైభవాన్ని మళ్ళీ యీ కాలంలో సాంస్కృతికోత్సవాలద్వారా నిలబెట్టుకొంటున్నదనుటలో సందేహంలేదు. గతసంవత్సరముమాత్రం చైనాదాడివల్ల యేర్పడిన అత్యవసర పరిస్థితి కారణముగా ఉత్సవాలు నిర్వహింపబడలేదు. కాని యీవంవత్సరం మళ్ళీ నిర్వహింపబడ్డాయి. ముందుముందు యీ వుత్సవాలను యింకా భారీ యెత్తున నిర్వహించుట యెంతైనా అవసరమని ఇక్కడ భావిస్తున్నారు.

సమాజాభివృద్ధి శాఖ సిబ్బంది కృషి

పరిశీలనసంఘాల ఏర్పాటు

న్యూఢిల్లీ, నవం 13

సమాజాభివృద్ధిశాఖ సిబ్బందికివారు నిర్వహిస్తున్న అభివృద్ధి కృషిలో అభీష్టము, ఆసక్తి కలిగించేందుకుగాను కొన్ని రాష్ట్రప్రభుత్వాలు సమాజాభివృద్ధి కార్యక్రమం అమలునిమిత్తము ఏర్పాటైన యంత్రాంగం శక్తిసామర్థ్యాలను పరిశీలిస్తున్నాయి.

సమాజాభివృద్ధి బ్లాకులలో వివిధ ఉద్యోగుల కృషినిర్వహణ, ఆసక్తి, సామర్థ్యాల విషయమై సమీక్షజరిపే నిమిత్తం పరిశీలనసంఘాలు ఏర్పాటు చెయ్యాలని మైసూరుప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంఘాలు ఆయా ఉద్యోగులపనికి సంబంధించిన నివేదికలను పరిగణనలోకితీసుకొని వారికృషి ఆసక్తివంటి ఇతర విషయాలపై సమీక్ష జరపడానికి వారిని ఇంటర్వ్యూ చేస్తాయి.

కొన్నిమాసాలక్రిందట ఒరిస్సా రాష్ట్రప్రభుత్వం గ్రామస్థాయి కార్యకర్తలను వారిపై అధికారులు పంపిన వార్షిక నివేదికలు ఆధారంగా వారి పనినిబట్టి వర్గాలవారీగా విభజించి మూడు నాలుగు సంవత్సరాలుగా పనిలో వెనుకబడినవారిని సర్దిసునుంచి తొలగించగలమని హెచ్చరించింది. పనిలో బాగా వెనుకబడిన 60 మంది గ్రామస్థాయి కార్యకర్తలను ఉద్యోగమునుంచి తొలగించడంకూడా జరిగింది.

గతసంవత్సరం ఆగస్టునెలలో న్యూఢిల్లీలో సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవహారాలపై జరిగిన వార్షిక సమావేశంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు కేవలం అసమర్థులైన గ్రామస్థాయి కార్యకర్తలను ఉద్యోగమునుంచి తొలగించాలని సూచించబడింది

ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా బోధన

నాల్గోప్రణాళికాంతానికి లక్ష్యం పూర్తికావాలని విద్యాశాఖ మంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవం 13

నిన్న పరిసమాప్తమైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రుల సమావేశంలో ప్రాథమిక, సెకండరీ విశ్వవిద్యాలయ ఉన్నత విద్యకు సంబంధించి కొన్ని నిర్ణయాలుఆమోదించబడినాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశానికి వివిధ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రముఖ విద్యావేత్తలు హాజరయారు.

దేశంలో బాలబాలికలందరికీ, ఆరేళ్లు వచ్చినప్పటినుంచీ అయిదు సంవత్సరాల దాకా ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య బోధన జరగాలనే లక్ష్యాన్ని నాల్గవ ప్రణాళిక ఆఖరు నాటికి సాధించాలని ఈ సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో వెనుక పడిన రాష్ట్రాలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలను గురించి పరిశీలన జరిపి వాటిని వెంటనేపరిష్కరించాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించడమైంది.

ప్రాథమిక పాఠశాలలో చేరే పిల్లల సంఖ్య పెరిగినందుకూ, దేశములో అన్ని ప్రాంతాలలో అన్ని వర్గాల ప్రజలు కూడా తమ పిల్లలను బడికి పంపడానికి ఇష్ట పడుతున్నందుకు ఈ సమావేశం సంతృప్తిని ప్రకటించి నిర్ణీత వయః పరిమితులకు చెందిన బాలికలనందరినీ పాఠశాలలో చేర్పించడానికిగాను ప్రత్యేక కృషి జరగాలని, ఇందుకు అనువైన కార్యక్రమాలు ప్రారంభించాలనీ నిర్ణయించింది.

బాలికల విద్యావ్యాప్తి నిమిత్తము ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభించాలని కూడా ఈసమావేశం సిఫార్సు చేసింది. ఇవి నూటికి నూరు శాతం గాంటు లభించే కేంద్ర ప్రభుత్వ పథకాలుగా వుంటాయి. అంతేకాక ఇవి రాష్ట్ర ప్రణాళికా పరిమితులకు లోబడి వుండేవి కావు.

ఎలిమెంటరీ పాఠశాలా భవనాలు, ఉపాధ్యాయినుల కొరకు వసతిగృహాల నిర్మాణంనిమిత్తం అప్పులు మంజూరు చేయడానికి ఉద్దేశించిన ఒక క్రొత్త పథకం విషయంలో ఈ సమావేశము తమ అనుకూల్యాన్ని ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయున్ కబీర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నూతనముగాకరీంనగర్ తపాలాడివిజన్ ఏర్పాటు

వరంగల్, నవం 13

కరీంనగర్, ఆదిలాబాద్ రెవిన్యూ జిల్లాలనుకలిపి ఒక నూతన తపాలా మండలం ఒకటి ఈనెల 11 వ తేదీ నుండి ఏర్పాటుచేయబడి ది. దీన్నికరీంనగర్ తపాలాడివిజన్ అని వ్యవహరిస్తారు. ప్రస్తుతానికి దీని కార్యస్థానం హన్మకొండలో ఉంటుంది. 1964 ఏప్రిల్‌లో దీన్ని కరీంనగర్‌కు మారుస్తారు.

ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో తపాలా డివిజన్‌లు పనిచేస్తున్నాయన్నమాట.

లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్ష మండలి నియామకం

హైదరాబాద్, నవంబరు 13

కౌన్సిల్ అధ్యక్షమండలిలో శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, పేకుగాలేటి, రామకృష్ణయ్య, శ్రీమతి సరస్వతీదేవిని రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు నియమించారు.

పిటిషన్ల కమిటీకి వారు సభ్యులుగా నియమింపబడ్డారు. శ్రీయుతులు ఓ. ఎస్. రాజ (అధ్యక్షుడు) వెంకటరావు, లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, గోవిందరాజులు కార్యకర్తల సలహా సంఘానికి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రతాపరెడ్డి, మగ్దూం మొహిద్దీన్, పరశురాం నాయుడు నియమింపబడ్డారు.

కాలినడకన ప్రపంచ యాత్ర

ఇద్దరు భారతీయ యువకులు లండన్ చేరిక

లండన్, నవం 13

కాలినడకన ప్రపంచ యాత్ర చేస్తున్న ఇద్దరు భారతీయ సర్వోదయ కార్యకర్తలు శ్రీ ప్రభాకర మీనన్ [వయస్సు 28, కేరళ]. శ్రీ సతీష్ కుమార్ [వయస్సు 27, రాజస్థాన్]లు న్యూఢిల్లీనుండి 17 నెలల్లో 7 వేల మైళ్ళు నడిచి నిన్న లండన్ చేరారు.

వారు వ్రతికా విలేఖరులతో ప్రసంగిస్తూ పాశ్చాత్యరాజ్యాల వారన్నట్లుగానే ఆత్మరక్షణకు అణ్వస్త్రాలు అవసరమని రష్యావారు కూడా అభిప్రాయము వెల్లడిస్తున్నారని తెలియజేశారు.

ప్యారిస్‌లో డగాల్ భవనము ముందు ప్రదర్శనలు చేయబోగా మూడుదినాలు ఖైదు చేయబడినారు ఫ్రాన్స్‌నుండి బహిష్కరించబడ్డారు.

వీరు పదిదినాలుండి లండన్‌నుండి అమెరికా వెళ్తారు. అక్కడ వీరు ప్రెసిడెంట్ కెనడీనికలుస్తారని తెలుస్తున్నది.

సెంటల్ రైల్వే

నిజామాబాద్ లేక వరంగల్ లేక ఖమ్మంమెట్ స్టేషన్‌లో గుడ్స్ అండ్ పార్సిల్స్ పని నిర్వహణకు టెండర్లు

నిజామాబాదు లేక వరంగల్ లేక ఖమ్మం స్టేషన్లలో కంటాక్టర్ల తీసుకొనుటకు రైల్వేచే పిలువబడునట్టి అన్ని విధములైన వివరముల గుడ్స్ మరియు పార్సిళ్ళ నిర్వహణ మరియు నింపుట, ఖాళీచేయు పనుల చేయుటకు 16-12-63 నుండి 3 సంవత్సరములకు కార్మికులు సప్లయికి 2-12-1963 సా॥ 3-00 గం॥ అందునట్లుగా డివిజనల్ సూపరింటెండెంట (కమర్షియల్) సెంటల్ రైల్వే, సికింద్రాబాద్ వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు పరిశీలించుటకు గల నిబంధనలలో టెండర్ నిర్ణీత ఫారం మరియు అగ్రిమెంటు ఫారం పైన పేర్కొనబడిన 3 స్టేషన్లలో ప్రతి దానికి విడిగా డివిజనల్ సూపరింటెండెంట (కమర్షియల్) సెంటల్ రైల్వే సికింద్రాబాదు నుండి రు. 2/- చెల్లించి 30-11-1963 సా॥ 1-0గం. వరకు పొందవచ్చును. ఈ పైకము వాపసు యివ్వబడదు.

డివిజనల్ సూపరింటెండెంట

తంతి తపాలా శాఖ

ఆంధ్రా సర్కిల్

ఇండియన్ యూనివర్సిటీ యొక్క ఇంటర్ మీడియట్ పరీక్ష లేక సమానమైన పరీక్షలో పొందిన మార్కులను బట్టి ఆంధ్రా సర్కిల్ లో తంతితపాలా శాఖలో (వేతనం: 150-5-160-8-240 - ఇలి-8-280 - 10 - 300) వైర్ లెస్ ఆపరేటర్లుగా నియామకము కొరకు కొద్దిమంది వ్యక్తుల ఎన్నికకు ప్రతిపాదించబడినది.

వయస్సు:- 1-1-1963కు 18 సం॥ నిండి 24సం॥లోపు వుండవలెను. నిమ్న జాతులు/కొండ తరగతుల అభ్యర్థులకు 5 సం॥ ఎక్కువ వయః పరిమితి సడలింపబడును. నిబంధనల ప్రకారం మాజీ ప్రధాన సంస్థానము మరియు అండమాన్, నికోబార్ దీవులలో నివాసులు, కాంటీకీలకు కూడా సడలింపు గలదు. విద్యాయోగ్యతలు: అభ్యర్థి ఇండియన్ యూనివర్సిటీలో ఇంటర్ మీడియట్ పరీక్ష లేక సమానమైన పరీక్ష (3 సం॥ డిగ్రీ కోర్సుయొక్క మొదటి సంవత్సరం) ప్యాసయివుండి గణితము మరియు ఫిజిక్స్‌లో 40% తక్కువ లేని మార్కులుపొంది యుండవలెను లేక రిక్రూట్ మెంట్ నిబంధనల ప్రకారం నిర్ణీతమైన ఇంజనీరింగ్ లో డిప్లొమా పొంది యుండవలెను. అభ్యర్థి తప్పనిసరిగా మెట్రిక్యులేషన్ లేక హయ్యర్ పరీక్షలో హిందీ లేక సంస్కృతం లేక దిగువ నుదాహరించిన భాషలలో దేనిలోనైన ప్యాసయి వుండవలెను. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, ఉర్దూ బయటి ప్రదేశముల అభ్యర్థులచే ఎన్నికద్వారా వైర్ లెస్ ఆపరేటర్ల వర్గంలో పూర్తి చేయవలసిన మొత్తం ఖాళీల సంఖ్య 7. దీని నుండి నిమ్నజాతులకు 1 మరియు కొండ తరగతులకు 1 రిజర్వు చేయబడినది. తెలియజేయకుండా ఖాళీల సంఖ్య మార్పు చేయవచ్చును.

సంబంధించిన కాగితములతో దరఖాస్తులు సమీపమునగల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి 16-12-1963 వరకు అందజేయవలెను. గడువు తరువాత వచ్చే దరఖాస్తులు నిరాకరించబడును

దరఖాస్తు ఫారములు మరియు సంబంధించిన ఇతర పత్రములను పోస్టుమాస్టర్ జనరల్; ఆంధ్రా సర్కిల్, హైదరాబాద్ నుండి, పొందవచ్చును. దీనికి అయ్యేఖరీదు 0-50 న. పైసలు ఇండియన్ క్రాస్డు పోస్టల్ ఆర్డర్ ద్వారా పోస్టుమాస్టర్ జనరల్ ఆంధ్రా సర్కిల్, హైద్రాబాద్‌కు, హైద్రాబాద్ జనరల్ పోస్టాఫీసులో చెల్లించునట్లుగా పంపవలెను.

DA-XVII (543)/63.

దివాన్ దేవిడి వద్ద

17-11-63 ఆదివారం

ఉ॥ 10-00 గం॥ వేలం

ఫర్నిచర్, క్రాకరీ, వందలాది వివిధ సైజులలోగల చైనా ప్లేట్లు, కవర్లతోగల డిషెస్, ప్లాట్ డిషెస్ డజనులకొలది గల కప్పులు, సాసర్లు, చాకులు, చంచాలు, పూలతొట్లు, పెద్ద సైజుల స్టూరీలు, డజనులకొలది గల బ్లేడ్ మచ్చకుర్చీలు, మూసివేయబడిన కంపెనీ యొక్క అనేక వస్తువులు, రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, కిటికీలు, కరుగే బెడ్ జింకుషీట్లు. ఇనుప కమ్ములు, గడ్డర్లు, నిర్మాణపు వస్తువులు గలవు, నవంబర్ 16 శనివారం తనిఖీ.

జె మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్

ఫోన్: 44111

పాపాయి శుభనందర్భమున

మా పోషకులకు అభిమానులకు హృదయపూర్వక హార్దికాభినందలు

మా ఆవరణలో 15-11-1963 శుక్రవారం రాత్రి 7-0 నుండి 10-0 గం॥ వరకు జరిగే మహాలక్ష్మీపూజకు తాము బంధుమిత్రకుటుంబములతో సహా విచ్చేయకోరుచున్నాము.

నీలకంఠం బాలకిష్టయ్య

బట్టలదుకాణం, ఫోన్: 43304.

బిన్నీకి అధికారంపొందిన డీలర్లు A.A.

ప్రేక్షకులు, పత్రికలు ఏకగ్రీవంగా పొగడుచున్నారు.

అత్యద్భుత సాహస కృత్యముల చూపించుటలో కమల సర్కస్ పేరెన్నిక గాంచినదని ప్రతివారు అంటున్నారు.

ఆటల వేళల మార్పు గమనించండి:

నేడు సా॥ 2-0, 6-30, 9-30

నేడు 2-0 గం. తగ్గింపురేట్లపై పిల్లలకు ప్రత్యేక ఆట

కమల సర్కస్



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్-ఆం.ప్ర.

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: 10-30. 3-0, 6-30, 9-30

ఆదివారం ఉ: 10-30 కు మిలిటరీ వాళ్ళకు తగ్గింపురేట్లపై ప్రదర్శన

ఆదివారంతప్ప మిగతా రోజులలో సర్కస్ కూపన్లు కలిగిన విద్యార్థులకు మిల్లు, ఫ్యాక్టరీ వర్కర్లకు ప్రత్యేక తగ్గింపు

గ్యాలరీమినహా మిగతా అన్ని తరగతులకు ఉ॥ 9-00 నుండి 12-00 గం. వరకు అడ్వాన్సు బుకింగ్.



కమల్- హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజతా- సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

రేపే బ్రహ్మాండమైన విడుదల

ఇంద్రజాల ప్రదర్శనలతో సాహస కృత్యములతో వినోదవంతంగా చిత్రించిన వీరోచిత గాథ

షకీల్ మూవీస్ :

ఏక్ థా అలీబాబ

(కొంతభాగం ఈస్ట్‌మన్ కలర్)

తా॥ దారాసింగ్, నిషి, పెహెలన్, హీరాలాల్, బైగురు జోగేంద్రసింగ్.

రాయల్ హైద్రాబాదు శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

కృష్ణా హైద్రాబాద్ శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30

నటరాజ్ సికింద్రాబాద్

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

రేపు 2-30 గంటలకు గొప్ప విడుదల

ప్రతీకారచర్యలు, అద్భుత సన్నివేశములు గల గథాచిత్రం

కావ్యశ్రీ పిక్చర్స్ :

రాజాధిరాజు కథ (తెలుగు)

తా: ఎమ్. జి. ఆర్, పద్మిని, నంబియార్, వీరప్ప.

సాగర్-హైద్రాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్ మరియు ప్రభాత్-నిజామాబాద్



టి. వి. విడుదల.

Edited Printed andPublishedby N.NarothamReddy M. A. for the Golkonde Publications Ltd at Golkonda PrintingPress, Hyderabad A P.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవి శాఖ

అటవి శాఖాధికారి కార్యాలయము డివిజన్ ఆదిలాబాదు.

వేలము ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయున దేమనగా ఆదిలాబాదు ఫారెస్టు డివిజను ఆధ్వర్యములోనున్న 1964 సంవత్సరపు కలప వంటచెరుకు కోపుల వార్షికవేలము డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు ఆదిలాబాద్ లేక ఆయనచే నియమింపబడిన అధికారిచే డివిజనల్ ఫారెస్టు ఆఫీసు ఆదిలాబాదు యావరణలో నున్న హాలులోలో 1963 డిసెంబరు 18 మరియు 19 తేదీలలో 11-00 గంటలకు వేయబడును.

ఇతర వివరములు తెలుసుకొనదలచిన యెడల డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు ఆదిలాబాద్‌ను వ్యక్తిగతముగా లేక పోస్టు ద్వారా అడ్రసు చేయగలరు.

సం॥ వి. జానకిరాము నాయిడు

డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, డివిజన్ ఆదిలాబాదు.